జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 341 | హైదరాబాద్, అక్టోబరు 01 శనివారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

# యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న కేసీఆర్

## యాదాద్రి అభివృద్ధికి రూ.43కోట్లు
## వైటీడీఏకు 2,157 ఎకరాలు
## 100 ఎకరాల్లో నృసింహ అభయారణ్యం

యాదాద్రి భువనగిరి : యాదాద్రి ఆలయంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని సీఎం కేసీఆర్, ఆయన సతీమణి శోభ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి కేసీఆర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ దివ్య విమాన గోపురమునకు బంగారు తాపడం కోసం.. కేజీ 16 తులాల బంగారాన్ని విరాళంగా అందించారు. ఈ విరాళాన్ని కేసీఆర్ మనుమడు హిమాన్షు అందించారు. పూజల అనంతరం కేసీఆర్ కుటుంబ సభ్యులను ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. కుటుంబ సమేతంగా దర్శనానికి వచ్చిన కేసీఆర్‌కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి వారిని శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు దంపతులు దర్శించుకున్నారు. అంతకు ముందు ప్రగతి భవన్ నుంచి రోడ్డుమార్గం



ద్వారా చేరుకున్నారు. యాదాద్రిగుట్ట చుట్టూ వాహనంలో గిరి ప్రదక్షిణ చేశారు. అనంతరం సీఎం ప్రెసిడెన్షియల్ సూట్‌కు చేరుకొని, ఈ సందర్భంగా యాదాద్రి అభివృద్ధిపై మంత్రులు, అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. యాదాద్రి ఆలయానికి అనుబంధంగా జరిగే నిర్మాణాలు ఆధ్యాత్మిక శోభ విలసిల్లేలా అత్యంత వైభవంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. యాదాద్రి అభివృద్ధి కోసం రూ.43 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని ఆర్థికశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావును సీఎం ఫోన్‌లో ఆదేశించారు.

వైటీడీఏకు 2,157 ఎకరాలు

వైటీడీఏకు 2157 ఎకరాల భూమిని రెవెన్యూశాఖ పూర్తిస్థాయిలో అప్పగిస్తుందని, దాని నిర్వహణను వైటీడీఏ అధికారులు చూసుకోవాల్సి ఉంటుందని సీఎం పేర్కొన్నారు. ఈ భూమిలో ఆలయ అవసరాలు, పోలీస్‌శాఖ, ఫైర్ స్టేషన్, హెల్త్, రవాణా, పార్కింగ్ వంటి

(మిగతా 2లో..)

# సిడిఎస్‌గా అనిల్ చౌహాన్ బాధ్యతల స్వీకరణ



న్యూఢిల్లీ: భారత నూతన చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సిడిఎస్)గా జనరల్ అనిల్ చౌహాన్ (61) శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. హెలికాప్టర్ ప్రమాదంలో జనరల్ బిపిన్ రావత్ ప్రాణాలు కోల్పోయిన తొమ్మిది నెలల తర్వాత దేశ అత్యున్నత సైనిక కమాండర్‌గా అనిల్ చౌహాన్ బాధ్యతలు చేపట్టారు. దేశ రెండో సిడిఎస్‌గా బాధ్యతలు చేపట్టిన జనరల్ చౌహాన్ భారత ప్రభుత్వ సైనిక వ్యవహారాల శాఖ కార్యదర్శిగానూ కొనసాగుతారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ బాధ్యతల్లో కొనసాగనున్నారు.'భారత సాయుధ బలగాల్లో అత్యున్నత పదవీ బాధ్యతలు చేపట్టడం ఎంతో గర్వంగా ఉంది. త్రివిధ దళాల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రయత్నించడంతోపాటు అన్నిరకాల ఇబ్బందులు, సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటాను' అని బాధ్యతలు స్వీకరించిన అనంతరం జనరల్ అనిల్ చౌహాన్ అన్నారు. ఈ సందర్భంగా రైసినా హిల్స్ వద్ద ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే, వాయుసేనాధిపతి చీఫ్ మార్షల్ వీఆర్ చౌధరి, నేవీ చీఫ్ వైస్ అడ్మిరల్ ఎస్ఎన్ ఘోర్మేడ్ సమక్షంలో త్రివిధ దళాల నుంచి చౌహాన్ గౌరవ వందనం స్వీకరించారు. లెఫ్టినెంట్ జనరల్ అనిల్ చౌహాన్ ఈస్టర్న్ కమాండ్ చీఫ్‌గా 2021 మే నెలలో పదవీ విరమణ చేశారు. దాదాపు 40ఏళ్ల కెరీర్‌లో అనిల్ చౌహాన్ సైన్యంలోని అనేక పదవుల్లో పనిచేశారు. జమ్మూకాశ్మీర్, ఈశాన్య రాష్ట్రాల్లో తిరుగుబాటు కార్యకలాపాలను నిరోధించడంలో అనిల్ చౌహాల్‌కు అనుభవం ఉంది.

# అక్టోబర్ 24న తెలంగాణలో ఎంటర్ కానున్న 'భారత్ జోడో యాత్ర'




హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి:కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తోన్న భారత్ జోడో యాత్ర అక్టోబర్ 24న తెలంగాణలో ఎంటర్ కానుంది. ఇందుకు రూట్ మ్యాప్ ఫైనల్ అయ్యింది. రాష్ట్రంలో మొత్తం 13రోజుల పాటు 359కిలోమీటర్లు నడవనున్నారు రాహుల్ గాంధీ. మొదటి రోజు మహబూబ్ నగర్ జిల్లా మక్తల్ లోని కృష్ణ గ్రామం దగ్గర రాష్ట్రంలోకి ఎంట్రీ ఇవ్వనున్నారు రాహుల్. ఆతర్వాత రెండో రోజు దేవరకద్ర నియోజకవర్గంలో పర్యటించనున్నారు. మూడో రోజు మహబూబ్ నగర్ అసెంబ్లీ సెగ్మెంట్లో.. 4వ రోజు జడ్చర్ల లో పాదయాత్ర చేస్తారు. 5వ రోజు షాద్ నగర్, ఆరో రోజు శంషాబాద్ ప్రాంతంలో జరిగే పాదయాత్రలో పాల్గొంటారు. ఆతర్వాత 7వ రోజు శేరిలింగంపల్లి, 8వ రోజు పటాన్ చెరు నియోజకవర్గంలో రాహుల్ జోడో యాత్ర సాగనుంది. 9వ రోజు సంగారెడ్డి, పదవ రోజు సంగారెడ్డి జిల్లా జోగిపేట.. 11 వ రోజు నాడు శంకరం పేటలో పర్యటించనున్నారు. చివరి రెండు రోజులు జుక్కల్ లోనే పాదయాత్ర చేయనున్నారు రాహుల్ గాంధీ. భారత్ జోడో యాత్రను విజయవంతం చేసేందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనలని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. రాహుల్ పాదయాత్ర అనుమతి కోసం శనివారం డీజీపీని కలువనున్నామని చెప్పారు.

# జూబ్లీహిల్స్ మైనర్ కేసులో జువైనల్ బోర్డు కీలక తీర్పు



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: జూబ్లీహిల్స్ మైనర్ బాలికపై అఘాయిత్యం కేసులో జువైనల్ జస్టిస్ బోర్డు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐదుగురు మైనర్లలో నలుగురిని మేజర్లుగా పరిగణించాలని స్పష్టం చేసింది. ఐదో నిందితుడైన ఎమ్మెల్యే కొడుకును మాత్రం మైనర్‌గా ప్రకటిస్తూ ఉత్తర్వులు వెలువరించింది. మేజర్లుగా పరిగణించిన నలుగురిని సాధారణ నిందితుల్లాగే విచారించవచ్చని తేల్చి చెప్పింది. ఈ ఏడాది మే 28న జూబ్లీహిల్స్ లోని ఓ పబ్ వద్ద బాలికను కారులో ఎక్కించుకున్న ఆరుగురు నిందితులు అఘాయిత్యానికి పాల్పడ్డారు. కారులో నగరమంతా తిరుగుతూ దారుణానికి పాల్పడ్డారు. వారిలో ఒకరు ఎమ్మెల్యే కొడుకు కావడంతో ఈ ఘటన పెను దుమారం రేపింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు వారిని అరెస్ట్ చేయగా.. ఐదుగురు మైనర్లు కావడంతో జువైనల్ హోంకు, ప్రధాన నిందితుడు సాదుద్దీన్ మాలిక్ ను జైలుకు పంపారు. జులైలో జువైనల్ జస్టిస్ బోర్డు నలుగురు మైనర్లకు బెయిల్ మంజూరు చేసింది. ఎమ్మెల్యే కొడుకు హైకోర్టును ఆశ్రయించడంతో బెయిల్ మంజూరు చేసింది. ఆగస్టులో ప్రధాన నిందితుడైన సాదుద్దీన్ కు న్యాయస్థానం బెయిల్ ఇచ్చింది.

# రాష్ట్రపతి చేతుల మీదుగా ప్లే బ్యాక్ సింగర్ అవార్డు



ఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి: 68వ జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రదానోత్సవం చారిత్రాత్మ ఘట్టానికి వేదికైంది. జాతీయ ఉత్తమ నేపథ్య గాయనిగా ఎంపికైన గిరిజన మహిళ నంజియమ్మకు..ఆదివాసీ తెగలో జన్మించి...భారత రాష్ట్రపతి అయిన ద్రౌపది ముర్ము అవార్డును అందజేశారు. 68వ జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రదానోత్సవంలో నంజియమ్మ వినపడగానే...కరతాళ ధ్వనుల ప్రాంగణం మోరుమోగింది. నవ్వుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వద్దకు వచ్చిన నంజియమ్మ..ఆమె చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సమయంలో ప్రేక్షకులు లేచి నిలబడి శుభాకాంక్షలు తెలిపారు.

# సాగరహారంలో...
# మీ జాడ ఎక్కడ..?

### ప్రతిపక్షాలకు కేటీఆర్ సూటి ప్రశ్న



హైదరాబాద్ : తెలంగాణ ఉద్యమ సమయంలో చేపట్టిన సాగరహారానికి నేటితో పదేండ్లు పూర్తయిన సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్వీట్ చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ నాయకత్వంలో పతాక స్థాయికి తీసుకెళ్లిన సందర్భం.. లక్షల గొంతుకలు జై తెలంగాణ అని నినదించిన రోజు అని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతి రోజు పనికిమాలిన విమర్శలు చేసే ప్రతిపక్ష నేతలు రేవంత్ రెడ్డి, బండి సంజయ్, ప్రవీణ్ కుమార్, షర్మిలకు కేటీఆర్ సూటి ప్రశ్న వేశారు. తెలంగాణ ఉద్యమంలో మీ జాడ ఎక్కడ అని కేటీఆర్ నిలదీశారు.

# స్టాప్ లైన్స్ దాటితే వాహనదాలపై కఠిన చర్యలు



హైదరాబాద్ : హైదరాబాద్‌లో ట్రాఫిక్ పోలీసుల కొత్త రూల్స్ తీసుకొచ్చారు. అక్టోబర్ 3వ తేదీ నుంచి 'ఆపరేషన్ రోప్' పేరుతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నారు. సిగ్నల్స్ దగ్గర వాహనదారులు స్టాప్ లైన్స్ దాటితే ఇక నుంచి కఠిన చర్యలు తీసుకోనున్నారు. సిగ్నల్స్ స్టాప్ లైన్ దాటి ముందుకెళ్తే రూ.100 జరిమానా విధించనున్నారు. ఫ్రీ లెఫ్ట్‌ను బ్లాక్ చేస్తే రూ.1000 జరిమానా. ఫుట్‌పాత్‌లపై దుకాణదారులు వస్తువులు పెడితే భారీగా జరిమానా విధించనున్నారు.పాదచారులకు ఆటంకం కలిగేలా వాహనాలను పార్కింగ్ చేస్తే రూ.600 ఫైన్ వేయనున్నారు. అలాగే.. నో పార్కింగ్ ప్లేస్ లో వెహికిల్స్ పార్క్ చేస్తే.. టోవింగ్ వెహికిల్ ద్వారా ట్రాఫిక్ పోలీసులు పీఎస్ లకు తరలించనున్నారు. బైక్ నో పార్కింగ్ ఫైన్ 100 రూపాయలతో పాటు.. అదనంగా టోవింగ్ చార్జీ రూ.200 వసూలు చేయనున్నారు. ఇక కారు నో పార్కింగ్ ఫైన్ 200 రూపాయలతో పాటు అదనంగా టోవింగ్ చార్జీ రూ.600 వసూలు చేయనున్నారు.

# పుతిన్ ప్రకటన.. ఉక్రెయిన్ నాలుగు భూభాగాలు రష్యాలో విలీనం



మాస్కో : ఉక్రెయిన్‌లోని నాలుగు భూభాగాలు శుక్రవారం రష్యాలో విలీనమయ్యాయి. జపోరిజియా, ఖేర్సన్, లుహాన్స్క్, దెబెట్స్క్ స్వతంత్ర ప్రాంతాలు రష్యాలో విలీనమైనట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రకటించారు. క్రెమ్లిన్‌లోని సెయింట్ జార్జ్ హాల్‌లో జరిగిన వేడుకలో నాలుగు ప్రాంతాల అధిపతులు రష్యాలో విలీన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ.. ఇకపై నాలుగు ప్రాంతాలపై ఏదైనా దాడి జరిగినా.. అది రష్యాపైనే దాడి పరిగణిస్తామని స్పష్టం చేశారు. ఉక్రెయిన్‌కు చెందిన 15శాతం భూభాగం రష్యాలో కలిసిందని పుతిన్ పేర్కొన్నారు. మా భూభాగాలను కాపాడుకునేందుకు దేనికైనా సిద్ధమన్నారు. అయితే, పుతిన్ ప్రకటనపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మండిపడ్డారు. పుతిన్ ప్రకటన పనికిరానిదంటూ కొట్టిపడేశారు. వాస్తవాలను ఎవరూ మార్చలేరన్నారు. ఇదిలా ఉండగా.. నాలుగు ప్రాంతాల విలీన ప్రక్రియను వచ్చేవారం రష్యన్ పార్లమెంట్ ఆమోదించనున్నది. విలీనంపై రష్యా అధ్యక్షుడు పుతిన్ ఒప్పందానికి ఆమోదముద్ర వేయనున్నది.

హృదయ పూర్వక స్వచ్ఛంద ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు



ప్రజల సంక్షేమమే తన జీవితాశయముగా చేసుకొని
ప్రజల కొరకు ,పూలే, అంబేడ్కర్ రాజ్యాధికార సమితిలో
ఆశయాల సాధనకై ఉద్యోగ పదవిని సైతం తృణపాయంగా
వదిలేసి కదం తొక్కుతున్న ఉక్కు మనీషి.
బహుజన సమస్యలకై పోరాటం సల్పుతూ
కుల రహిత సమాజం కోసం, అబల కాదు సబల అని నిరూపిస్తూ,
నవతారనికి నాందిగా,అవయవదాతగా, విద్యాదాతగా
వ్యక్తిత్వం , మానవత్వం , నిబద్ధత, పట్టుదల, విజయం
అన్ని కలబోసిన మార్గదర్శి గూడూరు సీత మహాలక్ష్మిగారికి
మా హృదయ పూర్వక స్వచ్ఛంద పదవీ విరమణ శుభాకాంక్షలు



డా. కటికల శివభాగ్యరావు, IRS-vrs
నేషనల్ కన్వీనర్, PARS, ఫౌండర్ & చైర్మన్
స్నేహ టీవీ, అంబేద్కర్ టీవీ

## చీరలను పంపిణీ చేసిన ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు



తల్లాడ, సెప్టెంబర్ 30 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలం బాలప్పేట గ్రామపంచాయతీలో శుక్రవారం ఎంపిపి దొడ్డ శ్రీనివాసరావు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ కోసూరి వెంకట నరసింహారావు ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిపి శ్రీనివాసరావు హాజరై చీరలను మహిళలకు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో బాలప్పేట గ్రామ సర్పంచ్ కోసూరు వెంకట నరసింహారావు, ఉప సర్పంచ్ పూర్ణకంటి వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్ శ్రీను, నాగేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



మధిర సెప్టెంబర్ 30 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు స్థానిక మార్కెట్ యార్డ్ లో మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలోతెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాల్లో భాగంగా మధిర మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తా రు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తా రు నాగేశ్వరరావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలలో బతుకమ్మ పండుగ ఎంతో గొప్పదని ఈ పండగను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున నిర్వహించుకోవడం జరుగుతుందని వారు తెలిపారు.అనంతరం పెద్ద బతుకమ్మను ఏర్పాటు చేసి ఆ బతుకమ్మ చుట్టు కోలాటాలతో పాటలు పాడుతూ బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ లక్ష్మణరావు సూపర్వైజర్ జగదీష్ టీఆర్ఎస్ మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, రాజా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలన్న ఎమ్మెల్యే మంచిరెడ్డి




ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ తేదీ 30 ప్రజాపాలన ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డివివిధ శాఖలపై ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే సమీక్షించారు.గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్నా స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. మండలంలోని ఎంపిటిసిలకు ఒకొక్కరికి గ్రామాలభివృద్ధి కొరకు రూ.5లక్షల చొప్పున నిధులను ఎమ్మెల్యే కేటాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని కోరారు.కార్యక్రమంలో ఎంపిపి పి.కృపేష్, జడ్పిటిసి మహిపాల్, వైస్ ఎంపిపి ప్రతాప్ రెడ్డి, ఎంపిడిఓ జైరామ్ విజయ్, సర్పంచ్ ల సంఘం జిల్లా అధ్యక్షులు బి. రాంరెడ్డి, ఎంపీటీసీ ల ఫోరమ్ అధ్యక్షులు భరత్ రెడ్డి, సర్పంచ్ లు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమ్మెకు మద్దతు ప్రకటించాలి



మధిర సెప్టెంబర్ 29 ప్రజా పాలన ప్రతినిధివీఆర్ఏల సమ్మెకు రెవెన్యూ ఉద్యోగులు మద్దతు ప్రకటించి పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టాలని వీఆర్ఏల సంఘం కోరారు గురువారం మధిర తహశీల్దార్ రాంబాబును కలిసి వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏల సంఘం నాయకులు మాట్లాడుతూ వీఆర్ఏల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని 67 రోజులుగా శాంతియుతంగా వీఆర్ఏలు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. వీఆర్ఏల సమ్మెకు మద్దతుగా రెవెన్యూ ఉద్యోగులందరూ పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టి వీఆర్ఏల సమస్యల పరిష్కారానికి చొరవ చూపవలసిందిగా వారు కోరారు.

## గిరిజనులకు 10% రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలి

**సేవాలాల్ చిన్న రాష్ట్ర అధికార ప్రతినిధి జటోవత్ రవి నాయక్**



వికారాబాద్ బ్యూరో 30 సెప్టెంబర్ ప్రజా పాలన : గిరిజనులకు 10% రిజర్వేషన్ ఉత్తర్వుల జారీలో ప్రభుత్వం తాత్సారం చేయడం సహేతుకం కాదని సేవాలాల్చిన రాష్ట్ర అధికార ప్రతినిధి జటావత్ రవి నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ సేవాలాల్ బంజారా భవనం ప్రారంభోత్సవం సందర్భంగా గిరిజనులకు వారం రోజుల్లో 10% రిజర్వేషన్ ఉత్తర్వులు జారీ చేస్తామని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటన చేశారని గుర్తు చేశారు. నేటి వరకు ఎందుకు 10% రిజర్వేషన్ ఉత్తర్వులు జారీ చేయడం లేదని సేవాలాల్ సేన రాష్ట్ర అధికార ప్రతినిధి జాటోవత్ రవినాయక్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ రెండు రోజుల్లో గిరిజనులకు 10% రిజర్వేషన్ ఉత్తర్వులు జారీ చేయకపోతే సేవాలాల్ సేన ఆధ్వర్యంలో అన్నీ బంజారా సంఘాలను సమన్వయం చేస్తూ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడే చదరంగం ఆటలో గిరిజనులు ప్రతిసారి మోసపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో పునరావృతం కాకుండా జాతిని జాగృతం చేసి మా హక్కుల సాధన కోసం పోరాట మార్గాన్ని ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## వాసవి క్లబ్ గవర్నర్ పదవి నామినేషన్ దాఖలు



మంచిర్యాలబ్యూరో, సెప్టెంబర్29, ప్రజాపాలన : అంతర్జాతీయ వాసవి క్లబ్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా డిస్టిక్ వి107 ఎ వాసవి క్లబ్స్ నూతన గవర్నర్ అభ్యర్థిగా నామినేషన్లు దాఖలు అయ్యాయి. గవర్నర్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం బెల్లంపల్లి వైశ్య భవన్ లో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎన్నికల అధికారి, వాసవి క్లబ్ అంతర్జాతీయ సీనియర్ ఉపాధ్యక్షులు రేణిగుంట శ్రీనివాస్ ఆధ్వర్యంలో నామినేషన్లను అభ్యర్థుల నుంచి స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా మంచిర్యాల వాసవి క్లబ్ తరఫున అభ్యర్థిగా కొండ చంద్రశేఖర్ నామినేషన్ను మంచిర్యాల వాసవి క్లబ్ అధ్యక్షుడు కేశెట్టి వంశీకృష్ణ , కార్యదర్శి నలమాస్ ప్రవీణ్ లు గవర్నర్ అభ్యర్థి అంతర్జాతీయ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కొండ చంద్రశేఖర్ తో కలిసి ఎన్నికల అధికారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి రేణికుంట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ , వాసవి క్లబ్స్ డిఇఎస్ టి వి 107ఎ పరిధిలో మంచిర్యాల, ఆసిఫాబాద్, పెద్దపెల్లి , భూపాలపల్లి, కరీంనగర్ జిల్లాలోని దాదాపు 60 వాసవి క్లబ్లు సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రతి సంవత్సరం గవర్నర్ ఎంపిక లో భాగంగా 2023 సంవత్సరానికి గాను ఎన్నికల ప్రక్రియ ఈరోజు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు కటకం హరీష్ , ముక్తా శ్రీనివాస్, పవిత్రం శ్రీనివాస్, ఎకిరాల శ్రీనివాస్, కలికోట శ్రీనివాస్, ప్రస్తుత గవర్నర్ కోఆప్షన్ సభ్యుడు బాల సంతోష్, అంతర్జాతీయ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పుల్లూరి వెంకటేశ్వర్లు, జిల్లా క్యాబినెట్ కార్యదర్శి బోనగిరి వేణుగోపాల్ , కోశాధికారి పుల్లూరి బాలమోహన్, వికేయస్పీఇంచార్జి అప్పాల శ్రీధర్ , క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ అక్కెనపల్లి రవీందర్ , రీజియన్ చైర్మన్ వుత్తూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు వెచ్చిస్తుంది



నవాబు పేట్ . ప్రజా పాలన ప్రతినిధి. 30. పీఏసీఎస్ అధ్యక్షుడు ,టీఆర్ఎస్ అధ్యక్షుడు మాడెమోని నర్సింహులు నవాబ్ పేట .. కేంద్రంలో మహిళా సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేయడం జరుగుతుంది అని పీఏసీఎస్ అధ్యక్షుడు టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాడెమోని నర్సింహులు అన్నారు.శనివారం మహిళా సమాఖ్య మండల కమిటీ సమీక్ష సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడారు.టీఆరెస్ ప్రభుత్వం మహిళలకు రిజిస్ట్రేషన్ లు యాభై శాతం వరకు ఇచ్చింది అని అన్నారు.తక్కువ వడ్డీ తో రుణాలు ఇచ్చి ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు దోహదపడుతుంది అని తెలిపారు.ఇక ముమ్ముందు మరింత అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం మహిళలకు చేయూత నిస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో యంపీపీ అనంతయ్య యంపీడీఓ శ్రీలత టీఆర్ఎస్ నాయకులు ప్రతాప్ ఏపీఎం, మహిళా కమిటి మండల అధ్యక్షురాలు అరుణమ్మ సీసీ లు ఆయా గ్రామాల మహిళా కమిటీ అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచుల ఆత్మగౌరవ పండుగ బతుకమ్మ




చేవెళ్ళ సెప్టెంబర్ 30: (ప్రజా పాలన):షాబాద్ మండల కేంద్రం నాగర్ గూడా గ్రామంలో అర్హులకు ఆసరా పెన్షన్స్, మహిళలకు బతుకమ్మ చీరలను స్థానిక సర్పంచ్ ఈదుల కృష్ణ గౌడ్ స్వయంగా అందజేశారు. . ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆసరా పింఛన్లు అవ్వలకు , తాత లకు, వికలాంగులకు, వితంతువులకు, పుట్టినింటి మెట్టినింటి ప్రేమను నోచుకోని ఒంటరి మహిళలకు సహితం ఆసరా పింఛన్లు అందజేయడం యావత్ దేశానికి గర్వకారణమన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను అన్ని రాష్ట్రాలు ఆదర్శప్రాయంగా తీసుకుంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సునీత రామస్వామి కో అప్షన్ మెంబర్ పెంటయ్య. ఉప సర్పంచ్ శ్రీనివాస్ వార్డు మెంబర్లు సెక్రెటరీ అజిమ్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా షాపింగ్ మాల్

**చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు పిర్యాదు**
**వెంటనే మూసి వేయకుంటే ఆందోళన చేపడతాం**
**యూత్ కాంగ్రెస్ నాయకుడు పోచంపల్లి హరీష్**




బెల్లంపల్లి, సెప్టెంబర్ 30, ప్రజా పాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ఇటీవల ప్రారంభించిన వెంకటేశ్వర షాపింగ్ మాల్ ను వెంటనే మూసివేయాలని లేని పక్షంలో ప్రజలతో కలిసి ఆందోళన చెపడుతామని పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు పోచంపల్లి హరీష్ డిమాండ్ చేశారు.శుక్రవారం స్థానిక మీడియా తో మాట్లాడారు. బెల్లంపల్లి పట్టణంలోని కాంట్రాక్టర్ బస్తీలో ఇళ్ల మధ్యలో ప్రారంభించిన వెంకటేశ్వర షాపింగ్ మాల్ కు ప్రత్యేకమైన పార్కింగ్ స్థలం లేక వాహనాలన్నీ దారికి అడ్డంగా పెడుతున్నారని అన్నారు. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇంటికోసమై నిర్మించిన భవనంలో ఫైర్ సేఫ్టీ లేకుండా షాపింగ్ మాల్ ఎలా కొనసాగిస్తారని ప్రశ్నించారు. ఏదైనా ప్రమాదం జరిగితే దానికి బాధ్యత ఎవరు వహిస్తారని అన్నారు. అలాగే బతుకమ్మ, దసరా, పండుగలను దృష్టిలో ఉంచుకొని కస్టమర్లను ఆకర్షించడానికి పెద్ద పెద్ద డీజే లు పెట్టి అధిక సౌండ్ పెట్టి ప్రచారం నిర్వహిస్తున్నా రని దానివల్ల పరిసర ప్రాంతాల్లోని ప్రజలు, చిన్న పిల్లలు, వృద్ధులు, గుండె జబ్బులు ఉన్న వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఇండ్ల మధ్యన ఇంటి కోసం నిర్మించిన కాంప్లెక్స్ లో కమర్షియల్ గా వ్యాపారం చేసుకోవడానికి పార్కింగ్ స్థలం లేని భవనంలో షాపింగ్ మాల్ పెట్టుకోవడానికి పర్మిషన్ ఎవరిచ్చారని ప్రశ్నించారు. అలాంటి షాపింగ్ మాల్ ను స్థానిక ఎమ్మెల్యే ఎలా ప్రారంభిస్తారని ఆయన ప్రశ్నించారు. నిబంధనలను అతిక్రమించి కొనసాగుతున్న వెంకటేశ్వర షాపింగ్ మాల్ ను ఇండ్ల మధ్య నుండి వెంటనే తొలగించకపోతే షాపింగ్ ముందర ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తగిన ఆధారాలతో న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయిస్తామని ఆయన హెచ్చరించారు.

## జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన మడుపల్లి విద్యార్థి గోపి



మధిర సెప్టెంబర్ 30 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి జిల్లా ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పీట్ల.గోపి రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పద్మావతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య అందుతుందని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభ కలిగిన ఉపాధ్యాయులు పనిచేస్తున్నారన్నారు. తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు విద్యతో పాటు క్రీడా రంగాల్లో కూడా రాణించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగుర్ వలీ, నరసింహారావు, వేంకటేశ్వర రావు,బుసా కోటేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు చైతన్య విద్యా కమిటీ చైర్మన్ రాజేశ్వరి అధ్యాపక బృందం మరియు గ్రామస్తులు క్రీడలో ప్రతిబచాటిన విద్యార్థిని అబినందిచారు.

## సీతారామ ప్రాజెక్టు కట్టకు భారి గండి

**అమెర్ధ గ్రామానికి పొంచి ఉన్న ప్రమాదం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా పాలన: అశ్వాపురం: - మండలం అమెర్ధ పంచాయితీ శివారులోని జిన్నెలవాగు సమీపంలోని సితరామ ప్రాజెక్టు కట్ట తెగిపోయి భారి గండి ఏర్పడిన విషయాన్ని కొందరి రైతుల ద్వారా తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు నేలపట్ల సత్యనారాయణ రెడ్డి, నజీర్ షోను సందర్శించడం జరిగింది. టిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు కట్ట తెగిపోయి, భారిగా గండి ఏర్పడటంతో పంట పోలాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, దానితోపాటు అమెర్ధ గ్రామానికి గోదావరి నది వలన ప్రమాదం పొంచి ఉందని, తెగిపోయిన సీతారామ ప్రాజెక్టు కట్ట గండిని అతి త్వరగా పూడ్చాలని రైతులు కోరడంతో, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రేగా కాంతారావు కు తెలియపరచి పరిష్కారం చూపుతామని హామీ ఇవ్వడంతో, ఈ రోజు జిన్నెలవాగు సమీపంలోని సీతారామ ప్రాజెక్టు కట్టను సందర్శించడం జరిగింది.. త్వరితగతిన ప్రభుత్వ అధికారులు స్పందించి కట్టను పూర్చకపోతే భారీ ప్రమాదం సంభవించే అవకాశం ఉందని అక్కడ ప్రజలు చెబుతున్నారు..

## యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధికి సంబంధించిన అనుబంధ సేవల కోసం మాత్రమే వినియోగించాలని సీఎం సూచించారు. ఆలయ అర్చకులకు, సిబ్బందికి కూడా ఇందులోనే ఇళ్ల స్థలాలను కేటాయించాలని అధికారులను సీఎం ఆదేశించారు.

యాదాద్రిలో ఉన్న విలేకరులకు వైటీడీఏ బయటప్రాంతంలో ఇళ్ల స్థలాలు కేటాయించి, పట్టాలు పంపిణీ చేయాలని కలెక్టర్‌ను సీఎం ఆదేశించారు. యాదాద్రి టెంపుల్ టౌన్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న కాటేజీల నిర్మాణం, ఆలయ వైభవాన్ని ప్రతిబింబించేలా, పవిత్రమైన భావన వచ్చేలా ఉండాలని సీఎం అన్నారు. దాతలు కాటేజీల నిర్మాణం కోసం ఇచ్చే విరాళాలకు ఆదాయ పన్ను మినహాయింపునకు సంబంధించిన 80జీ అనుమతులు వెంటనే తీసుకోవాలని సీఎం అధికారులకు సూచించారు.

100 ఎకరాల్లో నృసింహ అభయారణ్యం

ప్రణాళిక ప్రకారం యాదాద్రి పరిసరాలు అభివృద్ధి కావాలని సీఎం అన్నారు. హెలిప్యాడ్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. యాదాద్రి ఆలయ వైభవానికి అనుగుణంగా వైటీడీఏ సమీపంలో జరిగే ప్రైవేట్ నిర్మాణాలకు, జాగ్రత్తగా పరిశీలించిన తర్వాతే అధికారులు అనుమతులివ్వాలన్నారు. వైటీడీఏ పరిధిలో ఉన్న100 ఎకరాల అడవిని 'నృసింహ అభయారణ్యం' పేరిట అద్భుతంగా అభివృద్ధి చేయాలని, స్వామివారి నిత్య పూజలు, కల్యాణం, అర్చనలకు అవసరమైన పూలు, పత్రాలు ఆ అరణ్యంలోనే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలసి సీఎం ఆదేశించారు.

## వీఆర్ఏ సమస్యలను వెంటనే పరిష్కరించాలి:బిజెపి

**జిల్లా కార్యదర్శి వేరు సాంబశివరావు**



మధిర,సెప్టెంబర్ 30 ప్రజాపాలన ప్రతినిధి వీఆర్ఏ సమస్యలను వెంటనే పరిష్కరించాలని,వారి పట్ల ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదని బీజేపీ జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు అన్నారు.శుక్రవారం మధిర మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏ నిర్వహిస్తున్న దీక్షలో బిజెపి నాయకులు కూర్చుని వీఆర్ఏలకు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.వీఆర్ఏలు గత 67 రోజులుగా సమ్మెలో పాల్గొంటూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యం ఉండటం సిగ్గుచేటన్నారు.సీఎం కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా వారికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.వారికి పే స్కేల్ చెల్లించి,55 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగుల అవకాశాలు కల్పించాలని కోరారు.ఈ దీక్షకు బిజెపి జిల్లా పక్షాన సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు,ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెరుమలపల్లి విజయరాజు,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు,జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, కోన నరసింహ రావు,కాసిన నాగభూషణం,గుండా చంద్రశేఖర్ రెడ్డి,కుక్కల రామ్,కొప్పు రావూరి రామా యోగేశ్వరరావు,రామకృష్ణ,సాయిరాం,కనపర్తి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ రైతులకు అండగా వైఎస్సార్ టిపి



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ తేదీ 30 ప్రజాపాలన ప్రతినిధి:పేదలకు భూములు దక్కే వరకు పోరాటం చేస్తామని ఖానాపూర్ రైతులకు వైఎస్సార్ తెలంగాణ పార్టీ అండగా ఉంటుందని వైఎస్సార్ టిపి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇంఛార్జి ఇటుకల సుగుణ రెడ్డి అన్నారు. శనివారం ఖానాపూర్ గ్రామంలోని నిరుపేద 60 మంది రైతులను కలిశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవేందర్ కాలనీలో గత వారం రోజుల నుంచి కొనసాగుతున్న నిరుపేద 60 మంది రైతుల పోరాటం కోసం తమకు మనో ధైర్యాన్ని ఇచ్చారు గత ప్రభుత్వం తమకు ఉచితంగా పట్టాలిచ్చామని గుర్తు చేశారు ఇప్పుడున్న ప్రభుత్వం అది లాక్కోవాలని చేయడం దారుణం అన్నారు టిఆర్ఎస్ పార్టీ అండతో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పేదల భూములను కబ్జా చేయడం దారుణమని ధ్వజమెత్తారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్ టీపి నాయకులు సామల జస్వంత్ రెడ్డి ,రాష్ట్ర విద్యార్థి విభాగం పాండల వినోద్ గౌడ్ రమేష్ ముదిరాజ్ మహ్మద్ ముస్తఫా కొంద్రు తరుణ్ రాజు విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు బత్తుల విక్రమ్ భూ నిర్వాసితులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పాఠశాల బిల్డింగులు భేష్..

### రెడ్డిగూడెంలో కలెక్టర్ వీపీ గౌతమ్..



తల్లాడ, సెప్టెంబర్ 30 (ప్రజా పాలన న్యూస్): తల్లాడ మండలంలోని కొడవటిమెట్ట (రెడ్డిగూడెం) గ్రామంలో గురువారం ఖమ్మం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. గ్రామ సర్పంచ్ బద్దం నిర్మల ఆధ్వర్యంలో మన ఊరు బి మనబడి ద్వారా పాఠశాలలో నూతన బిల్డింగులు నిర్మిస్తున్నారు. ఈ పనులను కలెక్టర్ స్వయంగా దగ్గరుండి పనులను పరిశీలించారు. పాఠశాల భవనం నాణ్యతతో ఉండటంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నూతనంగా నిర్మించే బిల్డింగులు నాణ్యతను పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తహశీల్దార్ గంటా శ్రీలత, ఎంపీడీవో రవీంద్రారెడ్డి, ఆర్ఐ రాధిక, ఎంపీఓ కొండపల్లి శ్రీదేవి, స్థానిక నాయకులు బద్దం కోటిరెడ్డి తదితరులు ఉన్నారు.

## కార్డులు పంపిణీచేసిన చైర్మన్ ప్రదీప్ రెడ్డి..



తల్లాడ, సెప్టెంబర్ 30 (ప్రజాపాలన న్యూస్): మండల పరిధిలోని కుర్నవల్లిలో పాత ఆసరా పెన్షన్ దారులకు డిజిటల్ కార్డులను సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్ రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్ లు మంజూరు చేసిందన్నారు.ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ను దీవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండలం నాయకులు అయిలూరి శివారెడ్డి, ఉప సర్పంచ్ వెంకటయ్య, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ పల్లె ప్రజల ఆధ్వర్యంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలు



జవహర్ నగర్ (ప్రజాపాలన ప్రతినిధి) :పట్టణ ప్రగతి లోని పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగమైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్ కార్పొరేటర్ పల్లపు రవి తమ డివిజన్లోని బి.జె.ఆర్ నగర్ లో స్థానికులు డ్రైనేజీలు లేక మురుగునీరు రోడ్డుపై పారుతుండగా వర్షానికి రోడ్లన్నీ జలమయం అవుతున్నాయని కార్పొరేటర్ కు తెలియజేయడంతో జనరల్ ఫండ్ లో నుండి 4 లక్షల రూపాయలు కేటాయిస్తూ 110 మీటర్ల పొడవు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాన్ని ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మేకల కావ్య డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ విచ్చేసి కొబ్బరికాయలు కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు మరియు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏడవ డివిజన్ కార్పొరేటర్ మెట్టు ఆశాకుమారి మెట్టు వెంకన్న ఆరవ డివిజన్ యువత అధ్యక్షుడు పల్లపు ప్రశాంత్, మాజీ వార్డు సభ్యురాలు పల్లపు ఉపేంద్ర, పల్లపు నరసింహ, శ్రీహరి, కృష్ణ, చంద్రమౌళి చారి, కళావతి, నరేందర్, రవీందర్ గౌడ్, కొండయ్య, కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ ప్రజల సమస్యలను పరిష్కరిస్తాను..: తల్లాడ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి..



తల్లాడ, సెప్టెంబర్ 30 (ప్రజా పాలన న్యూస్):ప్రజలు గ్రామసభ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి అన్నారు. శుక్రవారం తల్లాడ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను గ్రామసభలో మొర పెట్టుకోగా వాటిని పరిష్కరిస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు. అదేవిధంగా గుంటుపల్లి వెంకటయ్య పలు సమస్యలను లేవనెత్తారు. నూతన విద్యుత్ స్తంభాలు, మిషన్ భగీరథ తాగునీరు, తల్లాడ పట్టణంలో మహిళల సౌకర్యార్థం మరుగుదొడ్లు కట్టించాలని సర్పంచ్, ఈవో దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన ఈవో నరసింహారావు, సర్పంచ్ సంధ్యారాణి ఆ సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ దగ్గుల రఘుపతి రెడ్డి, గ్రామపంచాయతీ వీడీసీ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, పలువురు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## సొంత కర్చులతో దుస్తుల పంపిణీ చేసిన సర్పంచ్ బూడిద రామిరెడ్డి



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ తేదీ 30 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం మండలం పరిధిలోని ఉప్పరగూడ గ్రామంలో సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి అధ్యక్షతన గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందికి సర్పంచ్ తన సొంత ఖర్చులతో తీసుకువచ్చిన బట్టలను దసరా కానుకగా సిబ్బందికి అందజేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరసింహారెడ్డి వార్డు సభ్యులు శ్రీనివాస్ లలిత శశిరేఖ మహేందర్ కోఆప్షన్ సభ్యులు సురేందర్ రెడ్డి గోపాల్ మమత కార్యదర్శి రిషిక నేత గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మహా బతుకమ్మ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్పర్సన్ డా.భోగ.శ్రావణి



జగిత్యాల, సెప్టెంబర్ 30 ( ప్రజాపాలన ప్రతినిధి): ఎమ్మెల్యే క్వార్టర్స్ లో జగిత్యాల పురపాలక సంఘం అధ్వర్యంలో మహా బతుకమ్మ పోస్టర్ ను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్పర్సన్ డా.భోగ.శ్రావణి ఆవిష్కరించినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత మహా బతుకమ్మ పండుగ ఘనంగా జగిత్యాల లో ఘనంగా నిర్వహిస్తున్నాం అని అన్నారు. నూతన మున్సిపల్ కౌన్సిల్ అధ్వర్యంలో ప్రజలు, నాయకులు అందరూ కలిసి విజయవంతం చేయాలని అన్నారు. వచ్చే బతుకమ్మ పండుగ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత వస్తాననీ తెలిపారని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత నియోజకవర్గం లో 172 చెరువులు బాగు చేసి, బతుకమ్మ పండుగ జరుపుకునే చెరువుల వద్ద బతుకమ్మ మెట్లు ఏర్పాటు చేశామని అన్నారు. పూల పండుగ ను ప్రజలు ఘనంగా నిర్వహించుకోవాలని, మహా బతుకమ్మ లో ప్రజలు భాగస్వామ్యం కావాలి అని అన్నారు. రాష్ట్రంలోనే జగిత్యాల బతుకమ్మ రెండవ అతిపెద్ద బతుకమ్మ అని అన్నారు. చైర్పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ఆడపడుచులు అత్యంత గణనీయంగా జరుపుకునే గొప్ప పండగ బతుకమ్మ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, కౌన్సిలర్ లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు స్థానిక బ్యాంకుల్లోనే తీసుకోవాలి: సిపిఎం



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ తేదీ 30 ప్రజాపాలన ప్రతినిధి: సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు స్థానిక బ్యాంకుల్లో తీసుకునేలా చర్యలు చేపట్టాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని సిపిఎం నాయకులు అన్నారు. బండ లేమూర్ గ్రామానికి చెందిన జోగు బాగ్యమ్మ, జరుపుల సంగీత లు అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందిన ఖర్చులు రు.15000లు, రు.10000 ల చొప్పున ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సహకారంతో మంజూరి కావడం జరిగింది. ఈ చెక్కులు నేడు బాధితులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పొచమోని కృష్ణ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చే డబ్బులు నిరుపేదల కు ఆర్థికంగా వెసలుబాటు ఇస్తుంది. కానీ వచ్చిన చుక్కలు స్థానిక బ్యాంకులో తీసుకోకుండా నగరంలో ఉన్న బ్యాంకు కు బాధితులను పంపిస్తున్నా రని అన్నారు. బాధితులు నగరానికి పోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున స్థానిక బ్యాంకుల్లోనే చెక్కులు తీసుకుని డబ్బులు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వెంకటేష్, జోగు జగదీశ్వర్ , వట్టి రాజు, గడ్డం అంజయ్య, జే. కిషన్ నాయక్ , తదతరులు పాల్గొన్నారు.

## ఆర్ధిక సహాయం చేసిన టీపీసీసీ సభ్యుడు వెడ్మ బొజ్జు పటేల్



జన్నారం, సెప్టెంబర్ 30, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని పొనకల్ గ్రామానికి చెందిన బచ్చల రాజన్న, దుమల్ల ఇందూర్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న టిపిసిసి సభ్యుడు ఆదిలాబాద్ డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ వెడ్మ బొజ్జు మరణించిన ఇంటికి వెళ్లి వారి కుటుంబాలను పరామర్శించి మనోదైర్యన్ని కల్పించారు. ప్రఘుడా సానుభూతి వ్యక్తం చేశారు. వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తానాని మాట ఇచ్చారు. శుక్రవారం ఇరు కుటుంబాలకు రూ, ఐదువేల చొప్పున కలిపి రూ, పదివేల రూపాయలను ఆర్థిక సహాయం కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోర్లకుంటా ప్రభుదాస్, మండల ప్రధాన కార్యదర్శి ఫసీ ఉల్లా, టౌన్ ప్రెసిడెంట్ దుమల్ల రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మామిడిపెల్లి ఇందయ్య, వార్డు మెంబర్ బీణవేణి గంగన్న, నాయకులు దూమల్ల రాజలింగు, నారపక శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు మంద రాజేష్, జై కుమార్ దూమల్ల ప్రశాంత్, రోహిదాస్, గ్రామ పెద్దలు దూమల్ల ఎల్లయ్య, సుదాకర్, సురేష్, రాజనర్సు, తదితరులు పాల్గొన్నారు.

## నవదుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత



జగిత్యాల, సెప్టెంబర్ 30 ( ప్రజాపాలన ప్రతినిధి): నవదుర్గ సేవ సమితి అధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గామాత అమ్మవారిని నవరాత్రోత్సవాలలో భాగంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత సురేష్ నిర్వహించినారు. వారి వెంట కౌన్సిలర్ అడువాల జ్యోతి లక్ష్మణ్, భవాని దీక్షపరులు, నవదుర్గ సేవ సమితి భక్త బృందం, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మను ఎత్తిన ఎంపీపీ చంద్రకళ




వికారాబాద్ బ్యూరో 30 సెప్టెంబర్ ప్రజా పాలన : బతుకమ్మ సంబరాలను వికారాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు భాగంలో శుక్రవారం సిబ్బంది ఆడి పాడారు. తీరొక్క పూలను సేకరించి బతుకమ్మను అందంగా పేర్చి మహిళా సిబ్బంది పాటలకు అనుకూలంగా అడుగులు వేస్తూ చప్పట్లు కొడుతూ ఆడారు. బతుకమ్మ ఆడిన అనంతరం వికారాబాద్ ఎంపీపీ కామిడీ చంద్రకళ బతుకమ్మను నెత్తిన ఎత్తుకున్నారు. తదనంతరం బతుకమ్మను చెరువులో వదిలేశారు. ఈ కార్యక్రమంలో సీఈఓ జానకి రెడ్డి డిప్యూటీ సీఈవో సుభాషిణి పిడిఓ సత్తయ్య వికారాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ మాతా నిషాంబిక దేవి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సీతక్క



మేడిపల్లి, సెప్టెంబర్ 30 (ప్రజాపాలన ప్రతినిధి)దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీశ్రీశ్రీ మాతా నిషాంబిక దేవి అమ్మవారిని ములుగు ఎమ్మెల్యే సీతక్క దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ తెలంగాణ ప్రజలందరిని అమ్మవారు చల్లగా ఉండేలా చూడాలని మొక్కారు. ఆధ్యాత్మికత వల్ల మానసిక ప్రశాంత ఏర్పడుతుందని,ప్రతి ఒక్కరూ కొంత సమయాన్ని దైవ చింతనలో ఉండలన్నారు.అనంతరం కాంగ్రెస్ కార్పొరేటర్లు ఎమ్మెల్యే సీతక్కను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పోగుల నర్సింహ్మా రెడ్డి, కొత్త ప్రవంతి కిషోర్ గౌడ్,మేడ్చల్ నియోజకవర్గం బిబ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మేడ్చల్ యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ల ప్రశాంత్,కాంటెస్టడ్ కార్పోరేటర్ రాపోలు ఉపేందర్, నాయకులు ఆసర్ల బీరప్ప, రామగళ్ళ నర్సింగ్ రావు,సురేష్, అలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


జన్మదిన శుభాకాంక్షలు



నిస్వార్థమైన వ్యక్తిత్వానికి ఆమె నిలువుటద్దం
సావిత్రీ భాయి పూలే ఎడ్యుకేషనల్ట్రస్ట్ ద్వారా
వేల మంది నిరుపేదలకు విద్యాదానం చేస్తున్న మనిషి
ఉద్యమాలలో తనదైన శైలిలో ముందుకు సాగుతున్న
ఉద్యమాల ఉక్కుమహిళ డా.గూడూరు సీతామహాలక్ష్మి..!

అఖిలభారత శరీర అవయవదాతల సంఘాన్ని స్థాపించి
శరీర అవయవాలను అందించేందుకు కృషి చేస్తున్న
సామాజిక కార్యకర్త..!



సామాజిక హితమే మేలని స్వచ్ఛంధ పదవీ విరమణ
చేసిన అపర త్యాగమూర్తి..పట్టుదల ఆత్మవిశ్వాసంతో
పలువురికి ఆదర్శంగా నిలిచిన ఆదర్శమూర్తి..!

నేడు పుట్టిన రోజు నిర్వహించుకుంటున్న
డా.గూడూరు సీతామహాలక్ష్మిగారికి
జన్మదిన శుభాకాంక్షలు



డా. కటికల శివభాగ్యరావు, IRS-vrs
నేషనల్ కన్వీనర్, PARS, ఫౌండర్ & చైర్మన్
స్నేహ టీవీ, అంబేద్కర్ టీవీ

# ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 01, అక్టోబరు 2022


## మీ చెరువులు, కుంటలు క్షేమమేనా?

నగరంలో వాన భావుకులైన పౌరుల ఊహాంచలాలలో కవిత్వ జల్లును వర్షించే రోజులు గతించాయి. సంపన్నులు, సామాన్యులను ఒకేలా భీతిగొలిపే పాడు రోజులు దాపురించాయి. ఇటీవల ఎడతెగని వర్షాలకు హై-టెక్ సిటీ బెంగుళూరు లోనయిన దుస్థితే అందుకొక నిదర్శనం. ఎంతో మంది నగరవాసులు తమ గృహాలను వదిలివేసి వెళ్లవలసి వచ్చింది. దాదాపుగా మునిగిపోయిన వాహనాలను రోజుల పాటు అలానే ఉంచివేయక తప్పలేదు. కార్యాలయాలను మూసివేశారు. జీవనోపాధులు ధ్వంసమయ్యాయి. ఆస్తి నష్టం వేల కోట్లలో సంభవించింది. ఇది, మన నవీన నాగరికులపై ప్రకృతి ప్రతీకారం సుమా. దీని గురించి నేను పదే పదే మొత్తుకుంటూనే ఉన్నాను. ప్చ్! ప్రయోజనమేముంది?బెంగుళూరుకు ఈ దుర్గతి ఎందుకు పట్టింది? 'చెరువు ఓడు, ఊరు పాడు' అనే లోకోక్తి ఆ ప్రశ్నకు సమాధానమని నిష్కర్షగా చెప్పక తప్పదు. విపులీకరిస్తాను. ముందుగా మనం తెలుసుకోవల్సిన వాస్తవాలు: ఒకటి%--% వరదలు, కరువులు, కాటకాలు, చలిగాడ్పులు, వడగాడ్పులు మొదలైనవి మనం తరచు అనూహ్య రీతుల్లో చవిచూసిన, చూడనున్న ప్రాకృతిక వైపరీత్యాలు. మారుతున్న వాతావరణ పరిస్థితులే ఆ బీభత్సాలకు కారణమవుతున్నాయి. బాధ్యులు ఎవరు? మనమే. అందరమూ అపరిమిత ఆర్థికాభివృద్ధిని అభిలషిస్తున్నాం. అందుకు ఇంధనం సమృద్ధంగా కావాలి. ఇంధన అవసరాలను తీర్చుకునే క్రమంలో కాలుష్యకారక వాయువులను వాతావరణంలోకి ఉద్గారిస్తున్నాం. రెండు-దక్షిణాసియాలో వరదలు వెల్లువెత్తనున్నాయి భూతాపం పెరిగిపోతున్న దృష్ట్యా వాతావరణంలో తేమ అధికమవుతోంది. ఇది, కుండపోత వర్షాలకు మరింతగా దారితీస్తోంది. ఈ వైపరీత్యం ఇప్పటికే మన అనుభవంలోకి రాలేదూ? పొరుగు దేశం పాకిస్థాన్‌లో మూడింట రెండువంతుల భూభాగం ఇటీవల ఎందుకు వరదల పాలయ్యిందో అర్థమయిందా? మూడు%--% ప్రస్తుతం మన ముందున్న విపత్కర పరిస్థితికి వాతావరరణ మార్పు ఒక్కటే కారణం కాదు. ఉద్దేశపూర్వకంగా నగరాలలోని చెరువులు, కొలనులు, సరస్సులు, మడుగులు మొదలైన జలవనరులు అన్నిటినీ ధ్వంసం చేశాం.తెలుసుకోవల్సిన వాస్తవాలా ఇవి? కాదు, బాగా తెలిసిన వాస్తవాలే. మరయితే ఆ క్లిష్ట పరిస్థితుల నుంచి బయటపడేందుకు తోడ్పడే కార్యాచరణకు మనం ఎందుకు పూనుకోవడంలేదు? వాతావరణ మార్పు విషమ ప్రభావాల నుంచి బయటపడేందుకు మనం చేయవలసిన దానిని చేస్తున్నామా? లేదు. వర్షపునీటిని చుక్క చుక్క ఒడిసిపట్టుకుని సంరక్షించుకోవడం లేదా సరస్సులు, చెరువులు, ఇతర పరివాహక ప్రాంతా లను కాపాడుకునేందుకు ఆర్థిక వనరులను మరింతగా ఉపయోగించవలసిన అవసరాన్ని మనం గుర్తించడంలేదు. ఎందుకని? స్థానిక పరిసరాల నుంచి మనం పూర్తిగా వేరుపడిపోయాం!నగరాల సుందరీకరణలో భాగంగా మన సరస్సులు విహార, వినోద నెలవులుగా మాత్రమే ఉపయోగపడుతున్నాయి. చెరువులు, సరస్సులు ఉన్న ప్రదేశాన్ని తనకు అవసరమైన, అందుబాటులో ఉన్న భూమిగా ఒక బిల్డర్ పరిగణిస్తాడు. దాంతో ఆ చెరువులు, సరస్సులు మాయమవుతాయి! హైదరాబాద్ మెగాసిటీలో కొత్త విమానాశ్రయాన్ని ఆ నగర ప్రధాన జలవనరు పరివాహక ప్రాంతంలో నిర్మించారు కాదూ?! అహ్మదాబాద్‌లో 100 సరస్సులు అంతరించిపోయాయి. వాటి నెలవుల్లో ఆకాశ హర్మ్యాలు వెలిశాయి. ప్రతి నగరానిదీ ఇదే విషాదగాథ. నీటిని సరఫరా చేస్తున్న జలవనరు కలుషితమయి పోయిందనో లేక అది సరఫరా చేస్తున్న నీరు సరిపోవడం లేదనో తదితర కారణాలతో నగరాలు ఆ జలరాశులను వదిలివేస్తున్నాయి. ఇప్పుడు నగరాలు తమకు అవసరమైన నీటిని తెచ్చుకోవడానికి ఎంత దూరమయినా వెళుతున్నాయి. దేశవ్యాప్తంగా 71 నగరాల జల-వ్యర్థ గాథలను వివరిస్తూ 2012లోExcreta Matters అన్న పుస్తకాన్ని వెలువరించాము. ప్రతి నగరమూ తన స్థానిక జలవనరును నిర్లక్ష్యం చేస్తూ సుదూర ప్రాంతాలలోని జలవనరుల నుంచి నీటిని ఎలా తెచ్చుకుంటోందో సమగ్రంగా వివరించాం. ఉదాహరణకు బెంగళూరు తన సొంత నది అర్కావతిని ఏనాటి నుంచో పూర్తిగా ఉపేక్షిస్తూ వస్తోంది. 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న, నగర మట్టానికి 1000 మీటర్ల దిగువన ఉన్న కావేరి నదినుంచి నీటిని సరఫరా చేసుకుంటోంది. ముంగిట యమునా నది ఉన్నా ఢిల్లీ నగరం 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న తెహ్రీడ్యాంపై ఆధారపడుతోంది. హైదరాబాద్ జలవనరులు మూసీ నది, హుస్సేన్ సాగర్, ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ కాలుష్య కాసారాలు కావడమో లేక ఎండిపోవడమో సంభవించింది. ఈ కారణంగా 80 నుంచి 120 కిలోమీటర్ల దూరంలో ఉన్న మంజీర, సింగూర్, నాగార్జునసాగర్ జలాశయాల నుంచి నీటిని తెచ్చుకుంటోంది. ఇంతదూరం నుంచి నీటిని తెచ్చుకునేందుకు రవాణా ఖర్చులు భారీగా ఉంటాయి. దారిమధ్యలో నీరు ఒలికిపోవడమూ జరుగుతోంది. ఈ రూపేణా జరిగే నీటినష్టం అంత చిన్నదేమీకాదు. మొత్తం మీద అంతిమ వ్యయాలు అత్యధికంగా ఉండడం అనివార్యమవుతుంది. తీరా సరఫరాలో అవకతవకలు, అసమానతలు ఎంతగా ఉంటాయో మరి చెప్పనవసరం లేదు. సుదూర ప్రాంతాల నుంచి రవాణా చేసి తీసుకొచ్చిన నీటిని సరఫరా చేసేందుకు అవుతున్న వ్యయాన్ని తమ పౌరుల నుంచి రాబట్టుకునేందుకు నగరాలు చాలా ప్రయాసపడుతున్నాయి. ఫలితంగా పటిష్ఠ మురుగునీటి పారుదల వ్యవస్థను అభివృద్ధిపరచుకోలేక పోతున్నాయి. దీనివల్ల వాటి స్థానిక జలవనరులు కలుషితమైపోతున్నాయి. ఎంత దూరంనుంచి అయితేనేం, ఎంత వ్యయమయితేనేం నీటిని తెచ్చుకుంటున్నాం కనుక స్థానికంగా ఉన్న జలరాశులను పునరుద్ధరించుకోవల్సిన అవసరం నగరాలకు కన్పించడం లేదు. ఇదెంతైనా శోచనీయం. వాతావరణ మార్పు పర్యవసనాలు అంతకంతకూ వికృతంగా మన అనుభవంలోకి వస్తోన్న ప్రస్తుత తరుణంలో కూడా స్థానిక జలవనరుల వ్యవస్థను ఉపేక్షించడం సబబేనా? కాదు. వాటి విలువను గుర్తించి తీరాలి. అవి వ్యర్థమైనవి ఎంత మాత్రం కాదు. వాటి ఉపయోగాలు ఊహాత్మకమైనవికావు. ఈ సత్యాలను ఎంత వడిగా అర్థం చేసుకుంటే అంత మంచిది. సమస్యలను తొలగించుకునే కార్యాచరణకు మనం పూనుకోవాలి. లేనిపక్షంలో మన భవిష్యత్తు మరింత ఘోరంగా పరిణమిస్తుంది.

## ఇరాన్ మహిళ ఆక్రోశానికి మన గొంతూ కలవాలి!




కేవలం రెండు వెంట్రుకలు హిజాబ్ నుండి బయటకు వచ్చాయని ఇరాన్‌లోని మతపరమైన మోరల్ పోలీసులు మహ్సా అమిని అనే 22 ఏళ్ళ అమ్మాయిని చిత్ర హింసలకు గురిచేసి పొట్టన బెట్టుకున్నారు. ఆమె లేత చిరునవ్వులు యవ్వనంలోకి అడుగు పెడుతూ కన్న కలలు అన్నీ ఒక్కసారిగా మాయమయ్యాయి. దీన్ని వ్యతిరేకిస్తూ ఇరాన్‌లో మహిళలు తిరుగుబాటు చేస్తున్నారు. ఈ తిరుగుబాటు అణచివేతలో ఇప్పటికి అధికార అనధికార అంచనాల ప్రకారం 50 మందికి పైగా చనిపోయారు. ఇరాన్‌లో ఇంటర్నెట్‌ను పూర్తిగా కట్ చేసి ఎటువంటి వార్తలు అందకుండా చేస్తున్నారు. ఈ సమాజం పురోగమించాలంటే హిజాబ్‌ను కోరుకునే మహిళల కన్నా హిజాబ్‌ను తగలేసే మహిళలు ముఖ్యం. హిజాబ్ కోరుకునే మహిళలు, తమ మత సాంప్రదాయాన్ని తాము అనుసరించాలని అనుకుంటున్నారు. అయితే హిజాబ్ వద్దనుకునే మహిళలు మత దురాచారానికి, ముఖ్యంగా వ్యవస్థీకృతమైన పురుష నియంతృత్వానికి, వ్యతిరేకంగా పోరాడుతున్నారు. అందుకే వీళ్ళకు మనం నిర్ద్వంద్వమైన మద్దతు ఇవ్వాలి. మనం వీళ్ళ వెంట నిలవకపోతే మనుషులు పెంచుకున్న దురాచారాలకు ఏదో ఒక సమ్మతిని వెతుక్కుంటూనే ఉంటాము. ఏ మతంలోనూ ప్రజలు వ్యక్తిగతంగా దుర్మార్గులు కారు. అయితే ఆయా మత విశ్వాసాలలో వ్యవస్థీకృతమైన ద్వేషాన్నీ, దురహంకారాన్నీ గుడ్డిగా విశ్వసిస్తున్నప్పుడే సమస్యలు తలెత్తుతాయి. నిజానికి ఖురాను ప్రకారం కేవలం తల మాత్రం కప్పుకోవాలి (33వ అధ్యాయం, 59వ వాక్యంబీ 24వ అధ్యాయం 31వ వాక్యం). అరబ్ దేశాలలో మగవాళ్లు కూడా తల కప్పుకుంటారు. అయితే ఈ ఆచారాన్ని మహిళలు ఒళ్ళంతా బురా? కప్పుకోవాలి అనే విపరీత స్థాయికి తీసుకువెళ్లింది అక్కడి పురుష అహంకార వ్యవస్థ.గ్లోబలైజేషన్ తర్వాత ప్రపంచ దేశాల ద్రవ్యోల్బణాన్ని మనం దిగుమతి చేసుకున్నాము. ప్రపంచవ్యాప్తమైన ఉద్యోగ, ఉపాధులను స్వీకరించాము. ఈ రోజు ఇరాన్ మహిళలపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా వెల్లువెత్తుతున్న నిరసనను కూడా మనం దిగుమతి చేసుకోవాలి.అంబేడ్కర్ ఈ బురఖా దురాచారాన్ని తీవ్రంగా నిరసించాడు. దీనిని ఒక Hideous Sight''గా వర్ణించాడు. అంటే వికారమైన దృశ్యం, అసహ్యమైన దృశ్యం అని అర్థం. ఒక మనిషి అలా ముసుగు వేసుకుని తిరగడం ఒక వికారమైన సాంప్రదాయం అని అంబేడ్కర్ అనడంలో ఖచ్చితమైన గమనిక ఉంది. నిజానికి అంబేడ్కరును కాంగ్రెస్ అణగదొక్కితే ముస్లింల నుంచి సహాయం తీసుకున్నాడు. ముస్లిం లీగ్ నుండి ఎన్నికై తర్వాత మంత్రిగా నియమితుడయ్యాడు. ముస్లింలకు కూడా ప్రత్యేక రిజర్వేషన్లు కావాలని వాదించిన వ్యక్తి ఆయన (నెహ్రూ తనకు అడ్డుపడటం వల్ల ఈ విషయంలో ముందుకు సాగలేకపోయాను అని అంబేడ్కర్ స్వయంగా ప్రకటించాడు). ముస్లిం మైనారిటీల విషయంలో ఎంత మద్దతు ఇచ్చినా, హిజాబ్ పట్ల తన వ్యతిరేకతను మాత్రం నిర్ద్వంద్వంగా ప్రకటించాడు. ఆయన సిద్ధాంతం ఆయన విశ్వాసం అలాంటిది. మనుషులను సమర్థిస్తూ, ప్రేమిస్తూనే, మనుషుల దురలవాట్లను గర్హించడం ఒక్క ఉన్నతమైన వ్యక్తిత్వానికి ప్రతీక. మనం ఈ విషయంలో అంబేడ్కర్ నుంచి నేర్చుకోవాలి.ఇరాన్‌లో ఈ హిజాబ్‌కు వ్యతిరేకంగా కదం తొక్కుతున్న మహిళలపై ప్రభుత్వం పాల్పడుతున్న చిత్రహింసలకు వ్యతిరేకంగా మద్దతు పలకాల్సిన మానవత్వం మనకుండాలి. ఈ భూప్రపంచం మీద ఇటువంటి వికారమైన సాంప్రదాయాన్ని వ్యతిరేకించే ప్రతి మహిళకు, ఏ దేవుడు అడ్డొచ్చినా సరే, కచ్చితంగా సణక్కుండా మన మద్దతు ప్రకటించాలి. మహ్సా అమిని చావు చివరిది అవ్వాలి! స్త్రీల స్వేచ్ఛను నిర్బంధించే ఏ మత దురాచారాన్నయినా ఈ మానవలోకంలో లేకుండా మట్టుబెట్టాలి!ముస్లిం స్త్రీ తనంతట తానే బురా? వద్దు అంటున్న ఈ రోజు ప్రపంచమంతా అడుగు ముందుకేసి ఆమెకు అండగా నిలవాలి. మధ్యలో పాశ్చాత్య దేశాలను బూచిలా చూపించి, లేదా ఆ విచ్చలవిడితనాన్ని బూచిలా చూపించి, సందులో సడేమియాలా ఈ దుస్సంప్రదాయాన్ని సమర్థిద్దాం అనుకునే మూఢులు లేకపోలేదు. హిజాబ్ ధరించాలా వద్దా అన్నది మగవాళ్ళ దయాదాక్షిణ్యాల మీద తీసుకోవాల్సిన నిర్ణయం కాదు. మండుటెండల్లో నిలువునా నల్లటి ముసుగు ధరించడం, ముక్కు నుండి వచ్చే గాలి మళ్ళీ ముఖానికే తగలడం, మంచి బట్టలు వేసుకోకుండా ఎప్పుడూ పైనుండి కిందకు ఒకే వస్త్రాన్ని దిగదీయడం, కళ్ళు మాత్రం బయట పెట్టి ప్రపంచాన్ని చూడ్డం, ఏదన్నా తినాలంటే ముసుగు ఎత్తి నోట్లో పెట్టుకోవడం మళ్ళీ చప్పున ముసుగు దించేసుకోవడం... ఏంటిది వికారం కాకపోతే! ఇలా తిరగడం, ఇలా బతకడం హక్కుగా కావాలి అనుకునేవాళ్ళది వెనుకబాటుతనం కాపోతే ఏమౌతుంది? అయితే బురఖా ఎంత వెనుకబాటుతనమైనా, చివరికి అదో వస్త్ర సాంప్రదాయమే! ఎవరైనా తాము వేసుకుంటామూ అని పట్టుబడితే, వద్దు అనే హక్కు ఎవరికీ లేదు. మన దేశంలో ఈ మెజారిటేరియనిస్టు మతవాద శక్తులు ప్రమాదకరమైనవి కాబట్టి, ఇవి ప్రతి హక్కునూ కాలరాయడానికి ముందుంటాయి కాబట్టి, హిజాబ్ ఒక వ్యక్తిగత స్వేచ్ఛ అని ముస్లిం మహిళల హక్కును సమర్థించాల్సిన అవసరం ఉంది. కానీ, నిజానికి ఇంతకంటే వికారమైన 'సెక్సువలీ కాన్షియస్' డ్రెస్సింగ్ ఏదీ లేదు.

## జోడో యాత్ర... జాతీయ కాంగ్రెస్ పునర్జన్మ!

'కాంగ్రెస్‌తో మీకు ఈ బాంధవ్యమేమిటి? "కాంగ్రెస్ అస్తిత్వం నశించిపోవాలి" అని ఖరాఖండితంగా మీరు చెప్పలేదా? మరి మీరే ఇప్పుడు ఆ పార్టీ నేతలతో కలిసి పాదయాత్ర చేస్తున్నారేమిటి? కాంగ్రెస్ నిర్వహిస్తోన్న భారత్ జోడో యాత్రలో మీరు ఎలా పాల్గొంటున్నారు?' గత మూడు వారాలుగా నేను పదే పదే ఎదుర్కొంటున్న ప్రశ్నలవి. విమర్శకులు నన్ను పరిహసిస్తున్నారు. ఆ 'కఠిన' ప్రశ్నలకు సమాధానాన్ని నేను తప్పక దాటవేస్తానని మీడియా ప్రతినిధులు భావిస్తున్నారు. లేదు, జవాబిచ్చే బాధ్యత నుంచి నేను తప్పించుకోబోవటం లేదు. అవి సముచిత ప్రశ్నలే. వాటికి ముక్కుసూటిగా ప్రతిస్పందించాల్సి ఉంది. నేనేమీ నా భావాలు, సంకల్పాలను వదులుకోబోవడం లేదు.ఇక ఇప్పుడు అసలు విషయానికి వస్తాను. ఆ ప్రశ్నలు వేసినవారిలో చాలా మంది, నేను అప్పట్లో చెప్పిన, రాసిన విషయాల గురించి పట్టించుకోలేదుబీ ఇప్పుడు చెప్పుతున్న వాటిని వినడం లేదు. వారికి జ్ఞాపకముందల్లా 'కాంగ్రెస్ అస్తిత్వం నశించి పోవాలి' అన్న వ్యాఖ్య మాత్రమే. ఇప్పుడు భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీతో కలిసి నేను నడుస్తున్న దృశ్యాలను మాత్రమే వారు చూస్తున్నారు. చూస్తున్న దాన్ని మాత్రమే విశ్వసిస్తున్నారు. ఇది సబబేనా?సత్యమేమిటి? 2019 మే 19న నేను ట్విటర్‌లో పోస్ట్ చేసిన వ్యాఖ్య ఏమిటో మరొకసారి చదవండి: 'కాంగ్రెస్ అస్తిత్వం నశించిపోవాలి. భారత్ భావనను కాపాడేందుకు ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని కాంగ్రెస్ నిలువరించి తీరాలి. నిలువరించలేని పక్షంలో భారతదేశ చరిత్రలో కాంగ్రెస్ నిర్వర్తించే సానుకూల, నిర్మాణాత్మక పాత్ర ఏదీ ఉండదు. ఒక ప్రత్యామ్నాయాన్ని సృష్టించేందుకు నేడు కాంగ్రెస్ పార్టీయే ఒక పెద్ద అవరోధంగా ఉంది'. రెండు రోజుల అనంతరం ఆ వ్యాఖ్యను విపులీకరిస్తూ ఒక జాతీయ దినపత్రికలో నేను ఒక వ్యాసాన్ని రాశాను: 'అసలు కాంగ్రెస్ పార్టీ అనేదే లేనట్టు ప్రత్యామ్నాయ రాజకీయాలు తమ లక్ష్య సాధనకు ఉపక్రమించకపోతే, అవి ముందుకు సాగలేవు. అందుకే కాంగ్రెస్ అస్తిత్వం నశించిపోవాలని నేను విస్పష్టంగా చెప్పాను'. కాంగ్రెస్‌ను గుడ్డిగా వ్యతిరేకించడమనే అనాలోచిత అలవాటు ఆధారంగా నేను నా వైఖరిని రూపొందించుకోలేదు. 'కాంగ్రెస్ వ్యతిరేకతా వాదం ఒక స్వల్పకాలిక రాజకీయ ఎత్తుగడ మాత్రమే. దానిని ఒక భావజాలంగా ఎంచుకోకూడదు' అని నేను అదే వ్యాసంలో స్పష్టం చేశాను. కాంగ్రెస్ నాయకత్వంపై నేను వ్యక్తిగత విమర్శలు కూడా చేయలేదు. 'నాకు పరిచయమున్న చాలా మంది రాజకీయ నాయకుల కంటే రాహుల్ గాంధీయే చాలా చిత్తశుద్ధి గల నేత. ప్రతి ఒక్కరూ ఈ యువ నేత గురించి భావిస్తున్న దానికి విరుద్ధంగా ఆయన చాలా తెలివైనవాడు'. చాలా మంది వ్యాఖ్యాతలు నా యీ అభిప్రాయాలను కించిత్ కూడా పట్టించుకోలేదు. నా విమర్శలోని ప్రధాన వాదన సూటిగా, సరళంగా ఉంది : నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభవ ప్రాభవాలు మన రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్యం, వైవిధ్యానికి ఒక పెను ముప్పుగా పరిణమిస్తున్నాయి... ప్రధాన జాతీయ ప్రతిపక్షంగా మన ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యాన్ని రక్షించే బాధ్యత కాంగ్రెస్‌పై ఉన్నది. మరి ఈ చారిత్రక కర్తవ్య నిర్వహణకు కాంగ్రెస్ గత ఐదేళ్లలో న్యాయం చేసిందా? సమీప భవిష్యత్తులోనైనా ఆ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించగలదని కాంగ్రెస్‌ను విశ్వసించవచ్చునా? విశ్వసించలేమన్నదే నా సమాధానం. ఆ చారిత్రక విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తించలేక పోవడమేకాదు, ఆ బాధ్యతకు నిబద్ధమవదలుచుకున్న వారికి ఒక అవరోధంగా కూడా ఉన్నది'. భారత్ భావనను రక్షించేందుకై బీజేపీ మహాశక్తిని కాంగ్రెస్ దీటుగా ఎదుర్కోవాలని నేను ప్రగాఢంగా ఆశిస్తున్నాను. ఆ ఆశంస ఆధారంగానే ఆ పురాతన భారత రాజకీయ పక్షం తన చారిత్రక బాధ్యతను సక్రమంగా నిర్వర్తించడం లేదని ఆరోపించాను. అవును, ఆ ఆశంసే, భారత్ జోడో యాత్రకు మద్దతునిచ్చేలా నన్ను పురిగొల్పింది. ఆ మద్దతు బేషరతుగా ఇస్తున్నదేమీకాదు. రాజ్యాంగ విలువలకు మున్నెన్నడూ లేని విధంగా ముంచుకొస్తోన్న ముప్పు, ఆ ప్రమాదాన్ని శాంతియుతంగా, ప్రజాస్వామికంగా ప్రతిఘటించాల్సిన ఆవశ్యకత గురించి భారత్ జోడో యాత్రకు మద్దతుగా 200మంది మేధావులు, ప్రజా ఉద్యమాల ప్రతినిధులతో కలిసి నేను సంతకం చేసిన ఒక ప్రకటన నొక్కి చెప్పింది. 'భారత్ జోడో యాత్రకు మద్దతునివ్వడం ద్వారా మేము ఒక రాజకీయ పార్టీతో గానీ, ఒక రాజకీయ నాయకుడితో గానీ మాకు మేము సంబంధం పెట్టుకోవడం లేదు. సంకుచిత రాజకీయ ప్రయోజనాలను పక్కన పెట్టి మన సమున్నత రాజ్యాంగ విహిత గణతంత్ర రాజ్యాన్ని కాపాడేందుకు అర్థవంతమైన, ప్రభావశీలమైన ప్రయత్నానికి తోడ్పడడమే మా లక్ష్యం' అని ఆ ప్రకటన స్పష్టంగా చెప్పింది.ఇది స్పష్టం చేస్తున్నదేమిటి? నా వైఖరిలో అప్పుడూ ఇప్పుడూ ఎటువంటి మార్పులేదు. అదొక సూత్రబద్ధమైన వైఖరి. భారతీయ జనతా పార్టీ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌ల దాడుల నుంచి మన సమున్నత రాజ్యాంగ విలువలను సంరక్షించే కొత్త, ప్రభావశీల రాజకీయాలను అన్వేషించడమే నా సంకల్పం. ఈ సంకల్ప సాధనకే నేను అప్పుడూ ఇప్పుడూ కాంగ్రెస్‌కు మద్దతునిస్తున్నాను. ఎందుకంటే సంఘ్ పరివార్ శ్రేణులను సమర్థంగా ఎదుర్కోగల జాతీయ ప్రతిపక్షం కాంగ్రెస్ మాత్రమే కనుక నేను మొట్ట మొదట కాంగ్రెస్ వెనుక నిలబడ్డాను. భారత్ భావనను రక్షించదలుచుకున్నవారు ఎవరైనా సరే తొలుత చేసే పని ఇదేనని కూడా నేను విశ్వసిస్తున్నాను.భారత జాతీయ కాంగ్రెస్ తన చారిత్రక బాధ్యతను నిర్వర్తించడంలో విఫలమవడమే కాకుండా అందుకొక అవరోధంగా ఉన్నదని కూడా మూడేళ్ల క్రితం నేను ఆక్షేపించాను. ఒక సహేతుక కారణం ప్రాతిపదికనే నేను ఆ ఆరోపణ చేశాను. మరి ఈ మూడేళ్లలో ఏమైనా మార్పు చోటుచేసుకుందా? కాంగ్రెస్‌లో మార్పు సంభవించిందా? లేక నా వైఖరిలో మార్పు ఏమైనా వచ్చిందా? 2019 లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ పాత్రపై నా విమర్శనాత్మక వైఖరిని మార్చుకున్నానా? లేదు. కాంగ్రెస్ పార్టీ గత మూడు సంవత్సరాలలో ఏమైనా మారిందా? మన గణతంత్ర రాజ్య పునాదులపై జరుగుతున్న దాడులను ప్రతిఘటించడంలో కాంగ్రెస్ శక్తి సామర్థ్యాలను విశ్వసించేందుకు దోహదం చేసే మార్పు ఏదైనా ఆ పార్టీలో చోటుచేసుకుందా? ఈ ప్రశ్నకు నేను నిజాయితీగా ఇవ్వగల సమాధానం ఒక్కటే 'నాకు తెలియదు'. చాలా మంది ఇతరుల మాదిరిగానే నేనూ ఈ ప్రశ్నకు సమాధానాన్ని కనుగొనడానికి ప్రయత్నిస్తున్నాను. కాంగ్రెస్ నాయకులు, సహ (భారత్ జోడో) యాత్రికుల నుంచి మాత్రమే కాదు, ప్రజల నుంచి కూడా ఎటువంటి సమాధానం వస్తుందో అని నేను తెలుసుకోగోరుతున్నాను. కాంగ్రెస్ నాయకులు, ముఖ్యంగా రాహుల్ గాంధీ లౌకికవాదం, సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం గురించి ప్రధానంగా మాట్లాడడాన్ని గమనిస్తున్నాను. ఆ అంశాలపై రాహుల్ ఎటువంటి సందిగ్ధతకు తావులేని విధంగా మాట్లాడుతున్నారు. భారత్ జోడో యాత్రలో పాల్గొనేందుకు ఇతర రాజకీయ పార్టీలు, ఉద్యమాలు, ప్రజా సంస్థలను కూడా కాంగ్రెస్ ఆహ్వానించిందన్న విషయాన్ని నేను విస్మరించడం లేదు. భారతీయ జనతా పార్టీని దీటుగా ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ నాయకత్వం నిశ్చయించుకుంది. ఇందులో ఎటువంటి సందేహం లేదు. కేవలం ఎన్నికలలో మాత్రమే కాకుండా రాజకీయంగా, సైద్ధాంతికంగా కూడా పోరాడేందుకు కాంగ్రెస్ సంకల్పించుకుంది. అయితే కాంగ్రెస్ ఆ పోరాటాన్ని మొక్కవోని దీక్షతో తుదకంటా చేయగలదా? ఇదీ, మన కాలం యక్ష ప్రశ్న. కాంగ్రెస్ పార్టీలోనివారికి మాత్రమే కాదు, విశాల భారతదేశం ముందున్న ప్రశ్న కూడా అది. ఈ ప్రశ్నకు ఆత్మవిశ్వాసంతో సమాధానమిచ్చేందుకు సరైన సమయం ఇంకా ఆసన్నమవలేదు. ఇంతకూ గత మూడేళ్లలో మారిందేమిటి? భారత్. దేశ పరిస్థితులలో ఎంత మార్పు! 2019లోనే మనదేశ పరిస్థితులు సరిగా లేవని మరి చెప్పనవసరంలేదు. ఈ మూడేళ్లలో మనం సాధించిన ప్రగతి ఆ చెడ్డ పరిస్థితులతో పోల్చలేనంతగా అధోగతికి జారిపోవడమే సుమా! మనం ఇప్పుడు ఒక కొండ అంచున ఉన్నాం. మన రాజ్యాంగం, మన స్వాతంత్ర్యోద్యమ వారసత్వం, మన నాగరికతా విలువలు ప్రమాదంలో ఉన్నాయి. ప్రభుత్వమూ, ప్రజాస్వామ్యం మాత్రమే కాదు మనకు తెలిసిన%--% స్వాతంత్ర్య ప్రదాతలు, గణతంత్ర రాజ్య నిర్మాతలు అందించిన%--% భారత్ మనుగడే తీవ్ర విఘాతాలను ఎదుర్కొంటూ పెద్ద ప్రమాదంలో ఉంది. మనం ఇప్పుడు చరిత్ర చౌరస్తాలో ఉన్నాం. వెలుగుబాటలో ముందుకు సాగాలి. అయితే అందుకు మనం మన అసూయలు, జగడాలు మానుకుని సమైక్యమవాలి. ఏకత్రాటిపై నిలబడినప్పుడే ప్రమాదాన్ని అధిగమించగలం.

# రాజ గోపాల్ రెడ్డి గెలుపు ఖాయం అని తెరాస నాయకులకు తెలిసిపోయిందన్న వివేక్ వెంకటస్వామి




చౌటుప్పల్, సెప్టెంబర్ 30 (ప్రజాపాలన ప్రతినిధి): మునుగోడు బహిరంగ సభకు అమిత్ షా వచ్చి వెళ్ళాక కేసీఆర్ లో భయం మొదలైందని దీంతో ప్రజలను మభ్య పెట్టేందుకు భారతీయ రాష్ట్ర సమితి అనే జాతీయ పార్టీ తో కెసిఆర్ ముందుకు వస్తున్నారని మునుగోడు ఉప ఎన్నికల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు వివేక్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం మొత్తం మునుగోడు ఉప ఎన్నిక వైపు చూస్తున్నారని. దీంతో కెసిఆర్ ప్రజలను మభ్య పెట్టాలని భారతీయ రాష్ట్ర సమితి పేరు తో కొత్త నాటకం చేస్తున్నాడని అన్నారు. లిక్కర్ స్కాం,ఇరిగేషన్ ప్రాజెక్టుల స్కాం లో వడి కెసిఆర్ ప్రజాపాలన మరిచారని అన్నారు. ఒక నియంతృత పాలన ,కుటుంబ పాలన తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ చేస్తున్నాడనిరాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి తన కుటుంబం ఆస్తులు,పార్టీ ఫండ్ పెంచుకుంటు రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నారన్నారు. తెలంగాణ ను తాగుబోతు తెలంగాణ చేసింది సరిపోక తన కూతురు తో ఢిల్లీ లో మద్యం మాఫియా నడిపిస్తుదేశాన్ని నాశనం చేయాలని చూస్తున్నారన్నారు.తెరాస పార్టీ కేవలం కల్వకుంట్ల ఆస్తులు పెంచుకునే పార్టీ అన్నారు. డబ్బు సంచులతో మునుగోడులో ప్రజాస్వామ్యాన్ని చంపాలని చూస్తున్నారని అన్నారు. మునుగోడు ప్రజలు చైతన్యవంతులని కెసిఆర్ చెప్పే గారడి మాటలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో రాజ గోపాల్ రెడ్డి కోవిడ్ సమయం లో నిరుపేదలకు ఎంతో సాయం చేశారని, నియెాజకవర్గంలో ఎవరైనా చనీపోయిున వారి కుటుంబాలను ఆదుకున్న గొప్ప వ్యక్తి కోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. , మునుగోడు లో రాజ గోపాల్ రెడ్డి గెలుపు ఖాయం అయిందని తెరాస నాయకులకు తెలిసిపోయిందన్నారు.మునుగోడు ప్రజలు రాజగోపాల్ రెడ్డికి ఉప ఎన్నికలో ఎంత మెజార్టీ ఆలోచిస్తున్నారని అన్నారు. స్వచ్ఛ భారత్ కింద నిరుపేదలకు టాయిలెట్స్ ,ముద్ర లోన్స్ కేంద్రం ఇస్తుందని అయుష్మన్ భారత్ కింద నిరుపేదలకు వైద్య కర్చు కేంద్రమే భరిస్తుందన్నారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కరోన సమయంలో రేషన్ ద్వారా నిరుపేదలకు 10 కిలోల బియ్యం అందించి. ఇప్పుడు 15 కిలోలు అందిస్తున్నారని తెలియజేశారు.

రాష్ట్ర ప్రభుత్వం నాసిరకం బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్నారని. ఈమధ్య ఒక మహిళ సోషల్ మీడియాలో బతుకమ్మ చీరలు బాగలేవని నిరసన తెలిపితే తన ఇంటి వద్దకు వెళ్లి ఖరీదైన చీర ను ఇచ్చి. కెసిఆర్ నీ పోగడమని టిఆర్ఎస్ నాయకులు చెబుతున్నారు. అబద్ధపు ప్రచారాలు చేయడంలో టిఆర్ఎస్ పార్టీ దిట్ట అని హుజరాబాద్ లో కూడా ఈటల రాజేందర్ ను బదాలం చేయాలని ఆ ఊరు సర్పంచ్ తో తప్పుడు ప్రచారాలు చేశారన్నారు.ఇప్పుడు మునుగోడు లో కూడా అదే నడుస్తుందని దీన్ని ప్రజలు తిప్పికొట్టాలని కోరారు. మునుగోడులో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజయం తథ్యం అని రాష్ట్రంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ బిజెపి ఇంచార్జ్ రేవూరి ప్రకాష్ రెడ్డి, చౌటుప్పల్ మండల,మున్సిపల్, భాజపా శ్రేణులు పాల్గొన్నారు.

## అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొన్న కార్పొరేటర్ శ్రీవాణీ వెంకట్ రావు



మేడిపల్లి, సెప్టెంబర్30 (ప్రజాపాలన ప్రతినిధి):రామంతాపూర్ డివిజన్లోని ఇందిరా నగర్ శ్రీ కృష్ణ యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మంటపంలో స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణీ వెంకట్ రావు దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు మణిధర్ యాదవ్ ,వేణు గోపాల్ ,మనోహార్ ,దేవేందర్ చౌదరి ,మహేష్ ,శేఖర్ ,వంశీ యాదవ్ ,మాధవ్ ,అభిషేక్ తదితరులు పాల్గోన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, సెప్టెంబర్30 (ప్రజాపాలన ప్రతినిధి)ఉప్పల్ భగయత్ లేఅవుట్ లో ఉన్న బొప్పాన్ చెరువు కట్ట మైసమ్మ దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా షామీర్పేట్ వినోద్ రెడ్డి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ, సంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కంచె మీది శివయ్య, బోనాల సుధాకర్, ఉపేందర్, రెడ్డి గారి సంజీవరెడ్డి, చంద్రారెడ్డి, నరసింహ, స్వామి, సుమన్ శర్మ, చింతల నరసింహ, రమ కాంత్ రెడ్డి, రవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుధాకర్ శెట్టి, సంజయ్ జైన్, వంజరి సంతోష్, రాజు, సాయిబాబా, కరిపే మల్లికార్జున్, సురేష్ పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల ఫ్రూట్ మార్కెట్ ప్రారంభించిన వేముల అమరేందర్ రెడ్డి



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ తేదీ 30 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని శుక్రవారం రోజున తుర్కయంజాల్ మున్సిపాలిటీ మునగనూర్ గ్రామంలోని తిరుమల ఫ్రూట్స్ %ు% వెజిటబుల్స్ మార్కెట్ ని ప్రారంభించడం జరిగింది ముఖ్యఅతిథిగా పాల్గొని టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు వేముల అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ తిరుమల ఫ్రూట్స్ వెజిటేబుల్స్ మార్కెట్ ని ప్రారంభించారు. ప్రజలకు సౌకర్యంగా ఉండే ఫ్రూట్స్ అందుబాటులో రావడం అని ఆయన యజమాన్యాన్ని అభినందించారు తిరుమల ఫ్రూట్ మార్కెట్ బృందం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి మహెూత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, సెప్టెంబర్30 (ప్రజాపాలన ప్రతినిధి) : రామంతాపూర్ మెయిన్ రోడ్ లో నెలకొన్న శ్రీ కట్టమైసమ్మ దేవాలయం చైర్మన్ బండారు వెంకటరావు ఆహ్వానం మేరకు దేవీ శరన్నవరాత్రి మహెూత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారి ప్రత్యేక పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి, సూరం శంకర్, జెసిబి రాజు, ఇతర నాయకులు కుమారస్వామి , శ్రీకాంత్, ప్రధాన అర్చకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య ను పరామర్శించిన అద్దంకి దయాకర్



హైదరాబాద్ 30 సెప్టెంబర్ ప్రజాపాలన: మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య ను పరామర్శించిన అద్దంకి దయాకర్ తదితరులు. గత కొద్దిరోజులుగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకొన్న విషయం తెలిసిందే. తదుపరి డిస్చార్జ్ అయి తన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. స్వగృహం నందు విశ్రాంతి తీసుకుంటున్న మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య ను గత కొద్దిరోజులుగా పలువురు నాయకులు అభిమానులు మాల మహానాడు కార్యకర్తలు పలువురు ప్రజాప్రతినిధులు పరామర్శించారు. నాయకులు అద్దంకి దయాకర్, నేతకాని గోమాస శ్రీనివాస్, లక్ష్మీనారాయణ,లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్. రాజ్ కుమార్ జాదవ్,రామ్ రాజ్ బహుజన్, రాష్ట్ర మహిళా కార్యదర్శి గాజుల రా%శీ% బాయమ్మ, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఆశోద రవి, సూర్యాపేట మాల మహానాడు ప్రధాన కార్యదర్శి కట్ల మురళి , మాల మహానాడు నామ నాగయ్య, జిల్లా గౌరవ సలహాదారుడు తుమ్మ కొమ్మ విజయ్, గపెన్ పహాడ్ మండల అధ్యక్షులు మాల మహానాడు,వరంగల్ రూరల్ జిల్లా అధ్యక్షులు సాధు నర్సింగ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోతి విష్ణు , జిల్లా కార్యదర్శి కమలాకర్ , నర్సంపేట మండల అధ్యక్షుడు నరసింగం,రాష్ట్ర అధ్యక్షుడు జంగా శ్రీనివాస్, రాజు వస్తాద్, బలవంతరావు సాయి గిరి, బిట్ల వెంకటేశ్వర్లు, తదితరులు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని పలువురు ఆకాంక్షించారు.గత పది రోజుల నుండి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ నిమ్స్ లో చేరి చికిత్స పొందుతున్న మాల మహానాడు జాతీయ అధ్యక్షుడుజి చెన్నయ్యగారిని తదితరులుపరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## సిపిఐ జాతీయ మహాసభలను విజయవంతం చేద్దాం

**రాష్ట్ర సిపిఐ కౌన్సిల్ మెంబర్ విజయలక్ష్మి పండిట్**



వికారాబాద్ బ్యూరో 30 సెప్టెంబర్ ప్రజా పాలన :24వ సిపిఐ జాతీయ మహాసభలను విజయవంతం చేయుటకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని రాష్ట్ర సిపిఐ కౌన్సిల్ మెంబర్ విజయలక్ష్మి పండిట్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణ ముందు భాగంలో అక్టోబర్ 14 నుంచి 18 వరకు విజయవాడలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ 24వ జాతీయ మహాసభల పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సిపిఐ కౌన్సిల్ మెంబర్ విజయలక్ష్మి పండిట్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ ప్రజలకు అండదండగా ఉంటుందని స్పష్టం చేశారు. వికారాబాద్ ప్రాంత మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఎదగాల్సిన ఆవశ్యకత ఉందని వివరించారు. ప్రజా సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ సిపిఐ ఉంటుందని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగే 24 వ జాతీయ మహాసభలకు వికారాబాద్ జిల్లా నుంచి పెద్ద పెద్ద సంఖ్యలో రావాలని సూచించారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో సిపిఐ పలు ఉద్యమాలలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా, జమీందారీ జాగీర్ దారి విధానాలకు వ్యతిరేకంగా పోరాడిందన్నారు. వికారాబాద్ జిల్లాలోని పలు సమస్యలను జాతీయ మహాసభలలో మాట్లాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాల్ రెడ్డి, సిపిఐ నాయకులు ఫిర్ మొహమ్మద్ నారాయణ,వెంకటేష్, అనంతయ్య,అబ్దుల్లా, నారాయణ,పుణ్యమ్మ, పరశురాం, సిద్దయ్య, రత్నం, శ్రీను, సతర్, భాగ్యమ్మ తదితరులు ఉన్నారు.

## ఐఆర్ డిఏ చైర్మన్ మొండి వైకిరి కారణంగా ఎల్.ఐ.సి ఏజెంట్లు ఆఫీసు ముందు ధర్నా



కొడిమ్యాల,సెప్టెంబర్ 30 (ప్రజాపాలన ప్రతినిధి):జగిత్యాల బ్రాంచి ఆఫీసు లో 1964 అల్ ఇండియా జె ఏ సి పిలుపు మేరకు శుక్రవారం రోజున భారతీయ జీవిత బీమా సంస్థ ఏజెంట్ల సమాఖ్య ఎల్.ఐ.సి కార్యాలయం ఆవరణలో పెద్ద ఎత్తున ఏజెంట్ల డిమాండ్ల పరిష్కారానికి చేపట్టిన ఆందోళన, నెల రోజుల నుండి ధర్నా చేపట్టారు, ఐ అర్ డి ఏ చైర్పర్సన్ మొండి వైఖరి కారణంగా, మా డిమాండ్లు... పాలిసి దారుల పై బోనస్ పెంచాలి, పాలిసి ల పై జిఎస్టీ ని రద్దు చేయాలి,ఏజెంట్ల కు కమిషన్ 2013,2016 ఐ ఆర్ డి ఏ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం పెంచాలి,5 నూతన సంవత్సరాల పై బడి బకాయి బడిన పాలిసీలు ల్యాప్స్ పునరుద్ధరించేకునే అవకాశం కల్పించాలి, ఏజెంట్లకు టర్మ్ ఇన్సూరెన్స్ పెంచాలి,ఏజెంట్లు గాని పాలిసిదారులు గాని ఆఫీసు లో ఇచ్చే ప్రతి కాగితానికి డ్యాకుమెంట్ రసీదు ఇవ్వాలి,క్లియ ఏజెంట్ల కు సదుపాయాలు పెంచాలి,అందరి ఏజెంట్ల కు గ్రూప్ మెడి క్లెయిమ్ వర్తింపజేయాలి,గ్రూప్ ఇన్సూరెన్స్ పెంచాలి,భారత ప్రభుత్వం ఏజెంట్ల కు ప్రొపెషనల్ గా గుర్తింపు చేయాలి,0% వడ్డీతో క్లబ్ ఏజెంట్ల కు హౌసింగ్ లోన్ ఇవ్వాలి, సిటిజన్ చార్టర్ లోకల్ భాషలో మదించి బ్రాంచి ఆఫీసు లో ప్రదర్శించాలి, పాలిసి బాండ్లు పోస్టల్ వారు ప్రింట్ చేసి పంపించే విధానం అపి పాత పద్ధతి ని కొనసాగించాలి,బ్రాంచి మరియు డివిజన్ ఆఫీసు లలో సర్వీసింగ్ విధానం మెరుగు పరచాలి,ఎడ్యుకేషన్ అడ్వాన్స్ ఇవ్వాలి,కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్,కాంట్రిబ్యూటరీ ప్రావిడెంట్ ఫండ్ స్కీమ్ ప్రవేశ పెట్టాలి, లియాఫీ బ్రాంచి అధ్యక్షుడు వెంకటస్వామి మాట్లాడుతూఎల్.ఐ.సి పైన ప్రజలకు అపార నమ్మకం,ప్రజలకు అనువైన ఎన్నో పాలసీలు చెప్పి, చైతన్యం కలిగించి కుటుంబాలకు భరోసా కల్పించేది ఏజెంట్లు మాత్రమే నని 13 లక్షల కుటుంబాలు పరోక్షం గా2 లక్షల కుటుంబాలు, ప్రత్యక్షం గా ఆధారపడి ఉన్నాయి అని అన్నారు,

## పల్లెల ప్రగతియే ప్రధాన లక్ష్యం

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**






వికారాబాద్ బ్యూరో 30 సెప్టెంబర్ ప్రజా పాలన : పల్లెల ప్రగతి ప్రధాన లక్ష్యమని సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శుక్రవారం మర్పల్లి మండల పరిధిలోని మల్లికార్జున గిరి గ్రామంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నాదిరీగ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచుతో కలిసి ప్రతి గల్లి గల్లి తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ కల్పించిన సువర్ణావకాశంతో మల్లికార్జునగిరి నూతన గ్రామపంచాయతీగా ఏర్పడిందన్నారు. గ్రామంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మూడు ప్రదేశాల్లో మినీ ట్యాంకులు (సింటెక్స్) లు నిర్మించి, వాటికి నల్లాలు బిగించాలని సంబందిత శాఖ అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ మంచినీటి పైపు లైన్లు ఎక్కడ కూడా లీకేజీలు లేకుండా, ప్రజలకు పరిశుభ్రమైన మంచినీటిని అందించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. నెలలో మూడు సార్లు 1, 11, 21వ తేదీలలో మిషన్ భగీరథ త్రాగు నీటి ట్యాంకులను కచ్చితంగా శుభ్రం చేయాలన్నారు. మిషన్ భగీరథ మంచి నీటిని ప్రజలందరూ.. త్రాగాలని అందుకు మిషన్ భగీరథ అధికారులు అవగాహన కల్పించాలన్నారు. గ్రామంలో అవసరమైనచోట నూతన స్తంభాలు ఏర్పాటు చేసి వాటికి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, పంట పొలాల వద్ద వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలన్నారు. గ్రామంలో నూతనంగా మురుగు కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేద్దామన్నారు. గ్రామంలో ప్రతి మంగళవారం ఉదయం తొమ్మిది గంటలకు పశువుల డాక్టర్ అందుబాటులో ఉండాలని పశువైద్య అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలోని ఆడపడుచులకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.


మీరు ఇల్లు / స్థలం కొనాలనుకుంటున్నారా...
లేదా అమ్మాలనుకుంటున్నారా?
అయితే ....
ఈ ప్రకటన మీకోసమే
సంప్రదించండి
8886911944

## ఆడబిడ్డలకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం..:ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



జగిత్యాల, సెప్టెంబర్ 30 (ప్రజాపాలన ప్రతినిధి): ఆడబిడ్డల సంతోషమే ధ్యేయంగా ప్రభుత్వ కార్యక్రమాలు చేస్తుందని బతుకమ్మ పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి కానుక బతుకమ్మ చీర అని ఎమ్మెల్యే డా.సంజయ్ అన్నారు. తెలంగాణ సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా బీర్ పూర్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అడబిడ్డలకు 1549 బతుకమ్మ చీరలను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పంపిణీ చేసినారు. అనంతరం పలు గ్రామాలకు చెందిన 13మంది లబ్ది దారులకు సీఎం సహాయనిది ద్వారా మంజూరైన 3 లక్షల64 వేల రూపాయల విలువగల చెక్కులను, ముగ్గురు ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే అందజేసినారు. అనంతరం మాట్లాడుతూ ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ శుభకాంక్షలు తెలియచేసినారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శిల్ప రమేష్, ఎంపీపీ రమేష్, కెడిసిసి జిల్లా మెంబర్ రామ్ చందర్ రావు, జిల్లా రైతు బంధు సమితి సభ్యులు కోలుముల రమణ, మాజీ జెడ్పీటీసీ శంకర్, మండల పార్టీ అధ్యక్షులు నారపాక రమేష్, మండల రైతు బందు సమితి కన్వీనర్ లు రాజేశం, కొల శ్రీనివాస్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్, ఉప అధ్యక్షులు శ్రీనివాస్ రావు, గంగాధర్, ఉప సర్పంచ్ హరీష్, గ్రామ శాక అధ్యక్షులు సుధాకర్, ఎంపిడిఓ మల్లా రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్లు, ప్రజాప్రతినిదులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - | కొడంగల్ | - | 9866027635 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| గొడ్లబాబూరావు | - | తల్లాడ | - | 9848236015 |
| ఎల్.వెంకట్ | - | మందమర్రి | - | 8106891666 |
| మహమ్మద్ హఫీజుద్దీన్ | - | కేతనపల్లి | - | 9701844456 |
| సాయిబాబు | - | భద్రాద్రి కొత్తగూడెం | - | 9603149645 |
| ఎన్.బండయ్య | - | చేవెళ్ల | - | 9959032940 |
| నరేందర్ | - | చేవెళ్ల | - | 9490148304 |
| ఎం.పరమేష్ | - | శంకరపల్లి | - | 7989723793 |
| ఊదిరి మహేష్ | - | చౌటుప్పల్ | - | 9550941419 |


## భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా మాస్టర్ ప్లాన్ రూపొందించాలి: జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి



మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 30, ప్రజాపాలన : జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలో భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా మాస్టర్ ప్లాన్ రూపొందించాలని జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్తో 5 మున్సిపాలిటీల కమీషనర్లు, చైర్పర్సన్లు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత నూతన పురపాలక చట్టం ప్రకారం పట్టణాలలో ప్రణాళికబద్ధంగా పట్టణాభివృద్ధికి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు . జిల్లాలోని 5 మున్సిపాలిటీలకు 20 సంవత్సరాలకు కార్యచరణ రూపొందించాలని, వచ్చే వారం ఎన్.ఐ.ఎ. బృందం క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధిత శాఖల అధికారులు ప్రక్రియ త్వరగా పూర్తి చేసి సోమవారం లోగా అందించాలని ఆదేశించారు. పట్టణ జనాభా, వాటర్, టవర్ ఇతరత్రా సంబంధిత శాఖల అధికారులు ముందు చూపుతో ప్రతిపాదనలు తయారు చేసి అందించాలని తెలిపారు. 2018 తరువాత ఇలాంటి అవకాశం రాలేదని, ప్రజలకు భవిష్యత్ ఉపయోగకరంగా ప్లాన్ తయారు చేయాలని, గ్రామాలలో అన్ని శాఖలకు సంబంధించి అధికారులను సమన్వయం చేసుకొని మాస్టర్ ప్లాన్ను రూపొందించడంలో వివిధ దశలలో పరిశీలించి నివేదిక అందించాలని కోరారు. అన్ని పురపాలక సంఘాల కమీషనర్లు ఆయా శాఖలకు కేటాయించిన పనుల జాబితా పూర్తి వివరాలతో తయారు చేయాలని తెలిపారు. పనులలో భాగంగా భూ సేకరణలో ప్రభుత్వ ఇతరత్రా భూములపై క్షుణ్ణంగా పర్యవేక్షించి ఎలాంటి తప్పులు లేకుండా ప్లాన్ రూపొందించాలని తెలిపారు. ప్లాన్ ఆచరణకు ముందు అభ్యంతరాల స్వీకరణకు అవకాశం కల్పించడం జరుగుతుందని, ఇందు నిమిత్తం విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ నల్మాసు కాంతయ్య, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మా భూములు మాకు ఇప్పించండంటూ తంగడపల్లి రైతుల ఆవేదన



చౌటుప్పల్, సెప్టెంబర్ 30 (ప్రజాపాలన ప్రతినిధి): నిరుపేదలైన మాకు ప్రభుత్వం ఇచ్చిన భూమిలో కొంతమంది దళారులు కబ్జా చేయాలని చూస్తున్నారని తంగడపల్లి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.వివరాల్లోకి వెళితే : తంగడపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 633 లో ఉన్న సీలింగ్ పట్టాను రైతులు సిలివేరు యాదయ్య తండ్రి సాయిలు కు 1ఎకరం, సిలువేరు అడవయ్య తండ్రి లింగయ్యకు 1 ఎకరం, బొడ్డు పొట్టయ్య తండ్రి రాములు కు 1 ఎకరం, ఆకిటి చంద్రయ్య తండ్రి ఎల్లయ్యకు 2 ఎకరాలు, కేతరాజు బుచ్చయ్య తండ్రి వెంకయ్యకు 1 ఎకరం, బొమ్మ కంటి మల్లయ్య తండ్రి వీరయ్య కు1 ఎకరం, సొప్పరి శంకరయ్య తండ్రి పాపయ్యకు 1 ఎకరం, అంతటి స్వామి తండ్రి రాజయ్యకు 2 ఎకరాలు, ఇప్ప మల్లయ్య తండ్రి నరసయ్య కు 2 ఎకరాల, భూమిని. సదరు పదిమంది రైతులకు 1975 వ సంవత్సరం ప్రభుత్వం పట్టా చేయగా. చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఉన్న తంగడపల్లి గ్రామం దినదిన అభివృద్ధి చెందుతున్న సందర్భంగా. తంగడపల్లి గ్రామానికి చెందిన కొంతమంది దళారులు కబ్జా చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సమావేశంలో రైతులు మాట్లాడుతూ 1975 వ సంవత్సరంలో ప్రభుత్వం మా యందు దయతలిచి సర్వేనెంబర్ 633 సీలింగ్ పట్టా నుండి 16 ఎకరాల భూమిని మా 10 మందికి చేశారన్నారు. అప్పటి ఉమ్మడి నల్లగొండ జిల్లా కలెక్టర్ మాకు పట్టా పత్రాలు ఇచ్చారని. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుబంధు కూడా ఇస్తున్నారని. అట్టి భూమిని నమ్ముకుని వ్యవసాయం చేస్తున్న మాపై తంగడపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు దళారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై మా భూముల్లో కడీలు నాటుతూ కబ్జా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూమిని నమ్ముకుని సాగు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న మాపై పలుమార్లు దళారులు దౌర్జన్యం చేస్తే పోలీసులు ఆశ్రయించడంతో ఆ దళారులపై కేసులు కూడా నమోదయ్యాయని అన్నారు. అయినను కూడా మాపై ఆ దళారులు దౌర్జన్యం కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే మా యొక్క భూమిని సర్వే చేయించి ప్రభుత్వం ఇచ్చిన మా భూమిని మాకు ఇప్పించాలని అధికారులను ఈ సందర్భంగా వేడుకున్నారు. లేనియెడల ఆర్డీవో తహసిల్దార్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు ఇప్ప మల్లయ్య, దానయ్య, అడవయ్య, పొట్టయ్య, చంద్రయ్య, బుచ్చయ్య, లక్ష్మయ్య, మల్లయ్య, శంకరయ్య, స్వామి, పాల్గొన్నారు.

## ఆహార పదార్థాల వ్యాపారులు సర్టిఫికేషన్ పొందాలి

**వ్యాపార సముదాయ అధ్యక్షులు పోకల సతీష్**




వికారాబాద్ బ్యూరో 30 సెప్టెంబర్ ప్రజా పాలన : ఆహార పదార్థాల వ్యాపారులు ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ అండ్ సర్టిఫికేషన్ తప్పనిసరిగా పొందాలని వ్యాపార సముదాయ అధ్యక్షులు పోకల సతీష్ సూచించారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలో గల సాకేత్ నగర్ లో ఎఫ్ఎస్ఎస్ఎఐ 2006 యాక్ట్ 55 ప్రకారం ఆహార పదార్థాలకు సంబంధించిన వ్యాపారులు, ప్రజలు అ వ గా ఎ ా నా పెంచుకోవాలి. భారత ప్రభుత్వం అదేశాల మేరకు ఆహార పదార్థాల వ్యాపారులు ఫోస్టాక్ %ళి% ఎఫ్ఓఎస్ టిఎసి %రి% శిక్షణ సర్టిఫికెట్ పొందాలని, సెక్షన్ 55 పట్ల ప్రజలు, వ్యాపారులు అవగాహనా పెంచుకుని పాటించాలని తెలిపారు. ఈ మేరకు వికారాబాద్ నగరం లోని హనుమయ్య నిలయం, సాకేత్ నగర్, ఒప్పొసిట్ బస్సు డిపో, ఫోస్టాక్ కార్యాలయంలో ఫసాయి యాక్ట్ 2006, సెక్షన్ 55 పై రాష్ట్ర కో ఆర్డినేటర్స్ సి. కేశవర్ధన్ రెడ్డి, ఎం. హరి కృష్ణ, ఎం. కృష్ణమూర్తిల అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి రాష్ట్ర ఇంచార్జ్ కెవిజివిఎం సింధు జోస్, మోహన్ బాబు, మేనేజర్ కె.సుధాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెూటల్స్, స్వీట్స్ అండ్ బేకరీస్, రెస్టారెంట్స్, ఫాస్టుఫుడ్ సెంటర్స్,బిర్యానీ పాయింట్స్, కూల్డ్రింక్స్, జ్యూస్ సెంటర్స్, మిల్క్ అండ్ మిల్క్ ప్రొడక్ట్స్, టి హబ్స్, ఐస్ క్రీం పార్లర్స్, మెస్ లు, చికెన్ అండ్ మటన్ షాప్స్, మినరల్ వాటర్ ప్లాంట్స్, కిరాణం అండ్ సూపర్ మార్కెట్స్, ఆహార సంబంధిత వ్యాపారులు ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ అండ్ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఫోస్టాక్ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ వారి వారి వ్యాపార సముదాయముల వద్దకే వచ్చి ఆధార్ జిరాక్స్, మొబైల్ నెంబర్, షాప్ పేరు సమాచారం సేకరిస్తారని, ఇందుకు ఫోస్టాక్ శిక్షణ సర్టిఫికెట్ కొరకు రుసుము చెల్లించవలేనని, శిక్షణ పొందిన తర్వాత సర్టిఫికెట్ ను మీ వద్దకే వచ్చి ఇవ్వడం జరుగుతుందని కెవిజివిఎం నిర్వాహకులు తెలియజేశారు. ఈ సమావేశంలో కెవిజివిఎం నిర్వాహకులు అండ్ రాష్ట్ర, జిల్లా కో ఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంక హాస్పిటల్ డాక్టర్ అలసత్వంతో గర్భంలోనే బిడ్డని కోల్పోయిన ఓ తల్లి

**చోద్యం చూస్తున్న అధికారులు**



చౌటుప్పల్, సెప్టెంబర్ 30 (ప్రజాపాలన ప్రతినిధి): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని శ్వేత ప్రియాంక హాస్పిటల్లో ప్రసవం కోసం వచ్చిన గర్భిణీ బోయిని జ్యోతి కి ప్రసవం చేయడంలో ఆలస్యం అవ్వడంతో బాబు కడుపులోనే మృతి చెందడంటూ బంధువులు శుక్రవారం ఆందోళన చేశారు. బంధువుల పట్ల, విలేకరుల పట్ల అగౌరవంగా ప్రవర్తిస్తున్న డాక్టర్ శ్వేతా ప్రియాంకపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## "నేరాల నియంత్రణ పోలీస్ దర్యాప్తుపై" రాష్ట్ర డిజిపి సమీక్ష సమావేశం"

**డీజీపీ మహేందర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్**




ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 30 , ప్రజాపాలన, ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆల్ యూనిట్ పోలీస్ అధికారులతో శుక్రవారం రాష్ట్ర డిజిపి మహేందర్ రెడ్డి ఐపీఎస్ క్రైమ్ రివ్యూ అండ్ ఫంక్షనల్ ఆర్టికల్ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర డీజీపీ మహేందర్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆసిఫాబాద్ జిల్లా నుండి జిల్లా ఎస్పి కె సురేష్ కుమార్ పాల్గొన్నారు. ఫంక్షనల్ ఆర్టికల్స్ జూలై నెలలో భాగంగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఫంక్షన్ పార్టికల్లో ఆసిఫాబాద్ జిల్లా టాప్ లో నిలిచిందని జిల్లా పోలీస్ పనితీరును డీజీపీ అభినందించారు. ఈ సందర్భంగా బీజేపీ మాట్లాడుతూ ప్రజలకు భద్రత విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని పోలీస్ అధికారులకు తెలిపారు. మహిళలు చిన్న పిల్లల పై అఘాయిత్యాలు నికి పాల్పడే వారికి త్వరితగతిన చట్టపరంగా శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) ఆచేశ్వర్ రావ్, ఏ ఆర్ అదనపు ఎస్పి భీమ్రావు, డిఎస్పి శ్రీనివాస్, కాగజ్నగర్ డిఎస్పీ కరుణాకర్, నాగేందర్, సిఐ లు, ఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నీట మునిగిన కాలనీలలో పర్యటించిన మంత్రి మల్లారెడ్డి డిప్యూటీ మేయర్ కార్పొరేటర్



మేడిపల్లి, సెప్టెంబర్30 (ప్రజాపాలన ప్రతినిధి) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్లో ఇటీవల కురుస్తున్న వర్షాలతో లోతటి ప్రాంతాలు జలమయమయ్యాయి. నీట మునిగిన కాలనీలలో స్థానిక కార్పొరేటర్ బొడిగే స్వాతి కృష్ణ గౌడ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ లతో కలిసి కార్మిక శాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి పర్యటించారు. అనంతరం మంత్రి ఎస్ఎన్డిపి పనులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొల్తురి మహేష్, బచ్చ రాజు, సీనియర్ తెరాస నాయకులు పప్పుల అంజిరెడ్డి, అల్లువాల దేవేందర్ గౌడ్ ,కాలనీ వాసుల, పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి: మంత్రి చామకూర మల్లారెడ్డి




మేడిపల్లి, సెప్టెంబర్30 (ప్రజాపాలన ప్రతినిధి): లాభపేక్ష లేకుండా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కార్మికశాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు.పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 19వ డివిజన్ గ్లోబల్ ఇంటర్నేషనల్ స్కూల్ ఎదురుగా నూతన భవనంలో కమల ప్రసూతి మరియు జనరల్ ఆసుపత్రిని స్థానిక కార్పొరేటర్ అలువాల సరిత దేవేందర్ గౌడ్, డిప్యూటీ మేయర్ శివకుమార్ గౌడ్ లతో కలిసి మంత్రి చామకూర మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ ఆశ అశోక్, కార్పొరేటర్లు మద్ది యుగంధర్ రెడ్డి, కొల్తూరి మహేష్ , కో ఆప్షన్ మెంబర్లు, సీనియర్ తెరాస నాయకులు, కాలనీ వాసుల, పెద్దలు, మహిళలు, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎందరికో.. మార్గదర్శకులైన మీకు...

# స్వచ్ఛంద పదవీ విరమణ మరియు జన్మదిన శుభాకాంక్షలు

**స్వచ్ఛంద పదవీ విరమణ చేసి పూర్తి స్థాయి సామాజిక సేవా కార్యకర్త గా కార్య క్షేత్రం లో అడుగిడు తున్న సందర్భం గాను మరియు జన్మ దిన శుభాకాంక్షలు కూడా తెలియ జేస్తూ ఆత్మీయ మిత్రుల అభినందన సందేశాలు**

ఉద్యోగ విరమణ అనంతరం మీరు చేపట్టే సామాజిక కార్యక్రమాలలో మీకు వితోదిక విజయము సంతృప్తి లభించాలని ఆకాంక్షిస్తూ.

**Prof.B.ప్రసాదరావు,ఆంధ్ర యూనివర్సిటీ**

ఆదర్శమూర్తి , సమాజ సేవకురాలు సీతా మహాలక్ష్మీ గారికి పదవీ విరమణ శుభాకాంక్షలు ... శుభాశీస్సులు ...

**లలితకుమారి.మురళి నగర్**

సీత గారు ,
మీ ఉపాధ్యాయ వృత్తి లో ఎందరో విద్యార్థులకి మంచి బాట వేసి స్వ చం గా పదవీ విరమణ చేసిన మీకు నా శుభాకాంక్షలు. ఇక ముందు ఆరోగ్యం మీద శ్రద్ధ తో సమాజహితం కోసం మీరు చేసే ప్రయాణం లో మాకు ఆదర్శంగా సాగాలి అని ఆశిస్తూ, ఆశ్వీర దిస్తూ

**మీ .కన్య కుమారి**

మేడం మీకు హృదయపూర్వక స్వచ్ఛంద పదవీవిరమణ శుభాకాంక్షలు.మీరు మరింత ఆనందంగా, ఉత్సాహంగా అన్ని కార్యక్రమాలు నిర్వహించాలని,మా అందరి మధ్య సరదాగా సమయం గడపాలని కోరుకుంటూ.....

ప్రేమతో...మీ **డి.స్వర్ణ శైలజ**

హృదయపూర్వక పదవీ విరమణ దినోత్సవ శుభాకాంక్షలు మేడం.మీరెప్పుడూ ఆనందంగా, ఆరోగ్యంగా వుండాలని కోరుకుంటూ....ప్రేమతో **మీ సురేఖ**



మేడం. నిజంగా చాలా అదృష్టవంతులు మీరు, పిల్లలు కూడా. అంతమంది పసి హృదయాలలో చిర స్థాయిగా గుర్తుండిపోయే అద్భుత గుర్తింపును సంపాదించుకున్నారు. వీటన్నిటికీ కారణం మీరు పిల్లలమీద చూపించిన ప్రేమ. మీరు ఎంతో మంది పిల్లలను చదివించారు, ఎంతో మందికి మంచి భవిష్యత్తు ఇచ్చారు. మీలాంటి ఉపాధ్యాయు రాలు దొరకడం పిల్లల అదృష్టం, మీలాంటి మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషిని కలవడం మా అదృష్టం మేడంగారు. ఉపాధ్యాయ వృత్తిని వదిలిన సమాజ సేవ ద్వారా మా అందరి కి దగ్గరగా ఉండడం మాలాంటి వారి అదృష్టం మేడంగారు.

**పెంట కోట రాజేష్ ,విశాఖ**

Congratulations maam on your successful completion of service and the decision to become a full time social activisÿ

**చల్ల పల్లి. స్వరూపరాణి**

మేడమ్ గార్కి ధన్యవాదాలు
మీరు తీసుకున్న నిర్ణయం ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. ఈ రోజుల్లో ఉద్యోగం వచ్చిన తరువాత ఎంత సంపాదించామా, ఎన్ని ఆస్తులు కూడబెట్టామా అని చూచే వారున్నారు. అలాంటిది మీరు సర్వీస్ లోవుండి ఎంతో సమాజ సేవ చేశారు చేస్తూ వస్తున్నారు ఇకమీరు స్వేచ్ఛ గా మీయొక్క కార్యక్రమాలు దిగ్విజయంగా కొనసాగించవచ్చు. మీకు తోడు ఎల్లప్పుడూ సహాయకారిగా ఉంటానని హామీ ఇస్తున్నాను.

**కె. ప్రసాదరావు, PARS.**

నమస్తే మేడం.
ఎంత గొప్ప ఉద్యమం మీది. మీరు స్వయంగా చెపితే గానీ నాలాంటి వారికి తెలియలేదు. స్ఫూర్తిదాయకమైన మీ పోరాటాలు అజరామరం, మార్గదర్శకం.

డా గూడూరు సీతామహాలక్ష్మీ గారు హేతువాది. అభ్యుదయవాది. మానవతావాది. వీరి వీడియో పూర్తిగా విన్నాను. ఒక సామాన్య ఉపాధ్యాయురాలిగా ఉంటూ అనేక విషయాలపై సమగ్ర దృక్పథం కలిగి వున్నారు. ఆచరణశీలిగా సమాజం కోసం తపించారు. వీరి గురించి అందరూ తెలుసుకోవాలి. ధన్యవాదాలు.



పేదలపాలిట పెన్నిధి
ఆత్మీయులకు సన్నిధి

మీ మాట వెన్నెలమూట
మీబాట ఆదర్శాల కోట

మీ చల్లని స్నేహహస్తం
మాకందరికీ అభయహస్తం

ఎనలేని మీ సేవలు
ఎందరో అభాగ్యులకు
దారి చూపు దివ్వెలు

మీ నవ్వులు
మా హృదయపు పూదోటలో
విరిసిన పువ్వులు

మీ సేవలకు ఎల్లలు లేవు
మా ప్రేమలకు హద్దులు లేవు

ఎన్నో అవార్డులు
మరెన్నో సత్కారాలు
ఎన్నో బిరుదులు
మరెన్నో కీర్తి కెరటాలు

అన్నీ అన్నీ....
మీ సేవలకు మచ్చుతునకలు...

విద్యార్థుల హృదయాల్లో సైతం
మీరు ఆదర్శగురువులై
అందరి హృదయాల్లో
చెరగని శాశ్వత ముద్రై

నేడు ఉద్యోగ జీవితాన్ని వదిలి
ఎన్నో మరచిపోలేని జ్ఞాపకాలను
మూటగట్టుకొని
రాబోయే కాలాన్ని
పది0తలుగా సేవకు అంకితం చేద్దామన్న
దృఢ సంకల్పంతో ఉద్యోగ విరమణ చేస్తున్న మీకు
ఈ చెల్లి ప్రేమపూర్వకంగా అల్లిన
అభినందన అక్షర సుమమాల!
మరచిపోలేని మన బంధం సాక్షిగా
అ0దిస్తున్న మమతల మాల!

**సీతమ్మ హృదయంలో కొలువైన భారతమ్మ , తెలంగాణ శరీర అవయవ దాతల సంఘం అధ్యక్షురాలు**







విద్యా దానం చేసి విద్యా దాత గా-
అవయవ దానం చేసి అవయవ దాతగా-
అనాధలకు అభాగ్యలకు అన్నదానం చేసి అన్నదాత గా-
ఎంతో మంది తో అవయవదానం చేయించి అవసరార్థులకు
అవయవాలనందించి ప్రాణాలు నిలిపే ప్రాణదాతగా-
అభాగ్యలకు వస్త్రదానం చేసి వస్త్ర దాత గాు
దాతృత్వాన్ని అణువణువునా నింపుకున్న మీరు
మీకు మీరే మేటి, మీకు ఎవరూ రారు సాటి
ఈరోజు పదవీ విరమణ పొందుతున్న
మా శ్రీమతి గూడూరు సీతామాలక్ష్మమ్మ గారికి
పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ-

**ఆత్మీయ సహోపాధ్యాయ బృందం**
**ఎంపీయుపీ స్కూల్,**
**శంకరం ,అనకాపల్లి మండలం**

పుట్టిన రోజు శుభాకాంక్షలు అమ్మ..మీ సేవపెదాలపై మందహాసం
హృదయంలో మమకారం
కళ్ళల్లో కారుణ్యం
చేతుల్లో దాతృత్వం
మనసులో మానవత్వం
నింపుకున్న
మహోన్నతమైన వ్యక్తిత్వం మీది??
మీ స్వచ్ఛమైన మనసుతో నిత్యము సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న
మీరు ఎప్పుడు సంతోషం గా ఉండాలి అమ్మ

**ధన లక్ష్మి, అచ్చుత పురం**

జైభీమ్ మేడం గారు
మీ నిర్ణయం భవిష్యత్తు తరాలకు దిశానిర్దేశం
మీ భవిష్యత్తులో మీరు వెళ్లే మార్గంలో మీతో పాటుగా మేమూ నడుస్తాం
జైభీమ్

నేటితరం మహిళాలోకానికి మకుటంలేని బహుజన మహిళాఉద్యమకారిని గూడూరు.సీతామహలక్షిగారు మనందరికి ఆదర్శం.చదువులతల్లి సావిత్రీబాయి పూలే అడుగుజాడల్లో సమాజాన్ని చైతన్యం చేయడమో కాకుండా ఆధునిక బహుజన సమాజం తరతరాలు తలెత్తుకునేలా శరీరఅవయధానకార్యక్రమాన్ని చేపట్టి ప్రజలనుచైతన్యపరిచి ఎంతోమందికి అవధానం చేసి ప్రాణధానం చేసిన చేస్తున్న నేటితరం సావిత్రీబాయి పూలే మన గూడూరు సీతామహలక్షి గారికి ఉద్యమాభినందనలు

బాధ లో ఉన్న పేద వారిని చూసి చలించి పోయే హృదయం....... చూసి జాలిపడి ఊరుకోకుండా ఆర్థిక, హార్దిక సాయం చేయడం...... పేదరికం మార్పు కొరకు సాంస్కృతిక సైనికురాలుగా మూడున్నర దశాబ్దాలుగా అనేక ప్రజా సమస్యలపై అనేక ప్రజా ఉద్యమాల్లో అత్యంత నిజాయితీగా నిస్వార్థంగా ప్రజల హృదయాలలో చెక్కుచెదరని చిరునవ్వు తో అలుపును సైతం ఆనందం గా మార్చుకుని మార్చింగ్ చేస్తున్న చెల్లికి....... నా హృదయ పూర్వక విప్లవాభి నందనలు....

సామాజిక సేవాపరులు, అనేక ఉద్యమాలకు నాయకురాలు, ఆదర్శ మహిళామని సీతామహాలక్షిమి గారికీ అభినందనలు, శుభాకాంక్షలు.

అలుపెరుగని ఆశయానికి నిండు నీరాజనాలు
అంబేద్కర్ బాటలో ఆమొక ఆశయ సాధకురాలు
జాతికి అంకితమైన నిత్యపోరాట ప్రతిమ
ఉపిరినంతా కూడగట్టిన ఉద్యమ గళం తాను
తెలుగింటి విప్లవాల వీరవనిత
నిరంతరం ప్రజాసేవలో తరించే మహిళా స్ఫూర్తి
నరనరాన జీర్ణించుకున్న మానవత్వం
కులాంతర వివాహాల నిండు ఆహ్వానం
అవయవాదనాలకు నిత్యం ఆయువు తాను
తన నవ్వే మంగళప్రదం
ఎందరో అనాధల అమ్మ తాను....
తెలుగింటి ఉద్యమాల వీరవనిత....
మహిళా లోకానికి స్ఫూర్తి ప్రధాత....
మోమున చిరునవ్వు చెరగని అమ్మలగన్న అమ్మ....
గౌరవనీయులైన శ్రీమతి. గూడురు సీతామహాలక్ష్మీ గారికి
హృదయ పూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు
అమ్మ మీరు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో నిత్యం కళకళలాడుతూ ఉండాలని కోరుకుంటూ...

**మీ అభిమాని**
**వాణి....**

మేడం! మీ ప్రయత్నం బాగుంది. మీకు అభినందనలు తెలియజేస్తున్నాను. మీ లాంటి వారు రక్తదానం, శరీర అవయవాలు దానం చేసి వాళ్ళను ప్రోత్సహించి మరో ప్రాణాన్ని కాపాడుతున్న మీకు, మీరు నడుస్తున్న సంస్థలకు చేతులెత్తి నమస్కరిస్తున్నాను

**జి అప్పలసూరి విజయనగరం**

ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి పదవి విరమణ చేస్తున్న గూడూరు సీతామహాలక్ష్మి మేడం గారికి హృదయపూర్వక ధన్యవాదములు మీ సేవలో ఇక పూలు అంబేద్కర్ రాజ్యాధికార సమితిలో నిండుగా నిండుగా ఉండాలని ప్రార్థిస్తున్నాను మీకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నాను మేడం

**ఇట్లు బద్వేల్ తాలూకా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి అధ్యక్షులు పిచ్చయ్య**

సోదరీమణీ శుభమధ్యాహ్నం. మీలాంటి ఉద్యమమూర్తులు ఇంకా ఇంకా చాలామంది పుట్టుకురావాలి.
ఎందుకంటే మీ అంత నిక్కచ్చిగా సామజిక , ఉద్యమాలు చేసినవారిని చూడలేదు. కనిసం వినలేదుకూడ.
ఎక్కడైతే పొగడ్తలు, సన్మానాలు వుంటాయో అటువంటి కార్యక్రమాలకుపరిమితమయ్యే డబ్బాగాళ్ళు నేటిరోజుల్లో కోకొల్లలుగా వుట్టుకొన్నున్నారు వారు అవకాశవాదులుతప్ప, నిజమైన ఆశయవాదులుకాదు.
ప్రకాశంజిల్లా కారంచేడుగ్రామ దళిత(మాదిగ ) మారణహోమంను ఖండించుటలో మీ పాత్ర మరువలేనిది తల్లీ.అన్యాయాలు జరిగినచోటకు చేరి అచ్చుట ప్రజలకు మీరిచ్చే ఓదార్పు, ధైర్యం, ఎంతధనమిచ్చినా రాదు.
నా మనసులోమాట.
అన్యాయాలను ఖండించి, ఎదిరించుటలో వీరనారివి.
ఆర్తులకు సేవచేయుటలో ప్రేమామూర్తివి.
వేవేల వందనాలు సోదరీమణీ.
7396954646.

విద్యార్థులుకి విద్యా భోధన మాత్రమే కాకుండ మానవత విలువలు నేర్పిస్తు సమాజ బాద్యతను తేలియపరుస్తూ తోటి వారికి సహాయం చేసే గుణాలను అలవటు చేస్తు నేటి బాలబాలికలే రేపటి గొప్ప సమాజానికి పునాది అని భావించి తెలుగు రాష్ట్రలలో సావిత్రి భాయ్ పూలే విద్యా మరియు స్వచ్ఛంద సంస్థను ప్రారంభించి ఎందరో విద్యార్థుల జీవితాలు తీర్చిద్దిన నాలో సేవ మరియు అభ్యుదయ భావలకు కారణమైన నా ప్రియమైన ఉపాద్యాయురాలు సీత మహాలక్ష్మి గారికి ఈ ఉపాద్యాయ దినోత్సవం సందర్భంగా పాదాభివందనలు సమర్పించుకుంటు...

**మీ విద్యార్థి**
**రాఘవ...**

అందరిలా జన్మించినా,కులం మతంను త్యజించి వయసుతోవచ్చే శారీరకఎదుగులకు తోడుగా జ్ఞానాన్ని అమితంగా ఆర్జించి మానవ సేవాజీతానికి బాటను ఎంచుకొని అంకితమైన ప్రేమామయీ మిమ్ము పొగడ నాతరమా!అన్యాయాన్ని ఎదిరించుటలో అపరకాళీ, మానవసేవలో మరో మదర్ తెరెస్సా..

మా మాతృభూమిలో ఉదయించిన మరో మదర్ థెరెస్సా మీరు, మీకు మీరే సాటి, మేటి, రారెవరూ మీకుపోటి. శుభరాత్రి.

నేటి సావిత్రిబాయి ... ఈ సీతమ్మ
గలగల పారే నవ్వుల జలపాతం జీవనదుల జీవన ప్రయాణం ..సముద్రమంత గుంభనంగా
అలల హోరులో సాగుతుంది సమావేశములకు రమ్మని అంటే రెక్కలు విప్పుకొని తేనెటీగలా వాలిపోతుంది సీతాకోకచిలుకకు వర్ణాలు వర్గాలు తెలియని అమాయకురాలు మా ఊరి పొలిమేర పెద్దమ్మలా తను గడప తొక్కిన వారికి వరాల జల్లులు కురిపిస్తుంది. మాటల మనిషిని కాను చేతల మనిషిని అని సంస్థ పేరుని ఇంటిపేరుగా మార్చుకున్న ఉద్యమకారిణిఅలుపెరుగని సామాజిక సైనికురాలు ఒక ఒరలో రెండు కత్తులు యిమడవు అంటారు ఉద్యోగం ,ఉద్యమం ,సేవ అనే మూడు కత్తులను
ఒక ఒరలో ఇముడ్చుకుని అందరి చేత ఔరా
అనిపించుకున్న యుద్ధ ప్రేమికురాలు
సావిత్రిబాయి ఆశయాలనే ఊపిరిగా చేసుకొని
ఎంతోమందికి కొత్తజీవిత బాటలు వేసి 'మరణించినా జీవించండి' అంటూ నినదిస్తూ...ఉన్న ఒకే ఒక జీవితాన్ని సార్థకం చేసుకున్న ధన్యురాలు ఈ సీతమ్మ.

**ఆమెకు ప్రేమతో**
**పూసపాటి రాజ్యలక్ష్మి .**

ADVT.

# గూడూరు సీతామహాలక్ష్మీగారికి పదవీ విరమణ-జన్మదిన శుభాకాంక్షలు




పేదలపాలిట పెన్నిధి
ఆత్మీయులకు సన్నిధి

మీ మాట వెన్నెలమూట
మీబాట ఆదర్శాల కోట

మీ చల్లని స్నేహహస్తం
మాకందరికీ అభయహస్తం

ఎనలేని మీ సేవలు
ఎందరో అభాగ్యులకు
దారి చూపు దివ్వెలు

మీ నవ్వులు
మా హృదయపు పూదోటలో
విరిసిన పువ్వులు

మీ సేవలకు ఎల్లలు లేవు
మా ప్రేమలకు హద్దులు లేవు

ఎన్నో అవార్డులు
మరెన్నో సత్కారాలు
ఎన్నో బిరుదులు
మరెన్నో కీర్తి కెరటాలు

అన్నీ అన్నీ....
మీ సేవలకు మచ్చుతునకలు...

విద్యార్థుల హృదయాల్లో సైతం
మీరు ఆదర్శగురువులై
అందరి హృదయాల్లో
చెరగని శాశ్వత ముద్రై

నేడు ఉద్యోగ జీవితాన్ని వదిలి
ఎన్నో మరచిపోలేని జ్ఞాపకాలను
మూటగట్టుకొని
రాబోయే కాలాన్ని
పది0తలుగా సేవకు అంకితం చేద్దామన్న
దృఢ సంకల్పంతో ఉద్యోగ విరమణ చేస్తున్న మీకు
ఈ చెల్లి ప్రేమపూర్వకంగా అల్లిన
అభినందన అక్షర సుమమాల!
మరచిపోలేని మన బంధం సాక్షిగా
అ0దిస్తున్న మమతల మాల!

**సీతమ్మ హృదయంలో**
**కొలువైన భారతమ్మ**
**, తెలంగాణ శరీర అవయవ**
**దాతల సంఘం అధ్యక్షు రాలు**

**అరుదైన మహిళ మన గూడూరు సీతా మహాలక్ష్మీ గారు.**

మిత్రులారా!

మన గూడూరు సీతా మహాలక్ష్మీ గారు అరుదైన మహిళ – సామాజిక ఉద్యమ నాయకురాలు.సాధారణంగా సేవా రంగంలో ఉండే వాళ్లు సామాజిక పోరాట రంగంలో ఉండరు – సామాజిక పోరాట రంగంలో ఉండే వాళ్లు సేవా రంగంలో ఉండరు.కానీ మన సీతా మహాలక్ష్మీ గారు రెండు రంగాల్లోనూ సమంగా కృషి చేయటం చాలా విశేషం – మరియు అరుదైన విషయం. అలాగే నేడు చాలా మంది లాల్ శిబిరంలో ఉండే మిత్రులు నీల్ శిబిరాన్ని నిర్లక్ష్యంగా చూడటం – నీల్ శిబిరంలో ఉండే మిత్రులు లాల్ శిబిరాన్ని నిర్లక్ష్యంగా చూడటం జరుగుతూ ఉంది – కానీ మన సీతా మహాలక్ష్మీ గారు ఈ రెండు శిబిరాల ప్రాధాన్యతను సమంగా గుర్తించిన లాల్ – నీల్ మైత్రీ ఉద్యమ కారిణి.ఆమె ఎంతో మంది అణగారిన విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తూ, వారి విద్యాభివృద్ధికి తోడ్పడుతూ, అంబేద్కర్ మహాశయుని సందేశాన్ని శిరసావహిస్తున్నారు. ఆమె చేస్తున్న అవయవ దాన ఉద్యమం అసాధారణం, అపూర్వం అని చెప్ప వచ్చు.సీతా మహాలక్ష్మీ గారు ఆనాటి సావిత్రీ బాయి అడుగు జాడల్లో నడవటమే గాక – సావిత్రీ బాయి జీవించి ఉంటే ఎలా ఉండేదో రేఖా మాత్రంగా మనకు కనిపిస్తున్నారు. మహిళా మణి రత్నమైన మన సీతా మహాలక్ష్మి గారికి దక్కిన ఈ గౌరవ పురస్కారానికి నిండు మనసుతో మనం అభినందనలు తెలుపుదాం! – మన సోదరి సీతా మహాలక్ష్మి గారికి అన్ని విధాలా అండదండలుగా నిలుద్దాం!

**మైత్రీతో..మీ**
**జి. కృష్ణార్జునరావు.**






## ఆమె ఒక ఉద్యమ సైన్యం

అపసవ్యత లేని సమాజాన్ని ఎవరు కూడా చూసి ఉండరు .అణచబడిన బాధ్యత పీడిత వర్గాల వారు తమ హక్కుల కోసం ఎప్పటికప్పుడు గళం ఎత్తుతూనే ఉన్నారు. చరిత్ర పొడుగునా ఉద్యమించినదే మనకు హక్కులు, అవకాశాలు దక్కవన్న వాస్తవాన్ని తెలుసుకున్న ఆధునిక యుగ మానవులు ఉద్యమాల బాట పడుతున్నారు.

ఉద్యమం జీవితాలకు అత్యవసర భాగం అయిపోయిన రోజులువి. 18 ఏళ్ల వయసు నుండే ఉద్యమాల దారుల్లోకి నడిచి వచ్చిన సంఘజీవి ,ధీశాలి గూడూరు సీతామాలక్ష్మి .నాటి నుండే ఆమె ఉద్యమాలు ఊపిరిగా చేసుకొని తన నడతను పోరు పథంలోకి మార్చుకున్నది .హేతువాద ఉద్యమంతో మొదలై దళిత ,మహిళా ఉద్యమాల లక్ష్మీ గా మారిపోయింది .విశ్రాంతి విరామ మెరుగని వినూత్న ఆశయజీవి లక్ష్మి .తెలుగు నేల ఎందరికో స్ఫూర్తినిచ్చేది తన జీవనగమనం .తనలోని నిబద్ధతకు వ్యక్తిత్వ మూర్తిమత్వానికి సలాం కొడుతున్నది సమాజం

సామాజిక సేవారంగం ఒక సంస్థకో,వ్యవస్థకో, వేదిక కో ,వ్యక్తికో చెందిన పరిమితమైన క్షేత్రం కాదు .అది నిత్య జీవన ప్రవాహమైన ఆగిపోని, మానవీయ గీతం .ఎలా అనుకున్నా అది నిరంతర ఉద్యమ గానం .అటు టీచరుగా ,ఇటు విశాల సామాజికరాలుగా సావిత్రిబాయి పూలేలా అపారమైన సేవలు అందిస్తూ, అవసరార్థులకు ఆపన్నులకు స్నేహ హస్తం అందిస్తూ కుటుంబ, బంధువుల,మిత్రుల అనుబంధాలను ఆత్మీయంగా విస్తరించుకుంటూ, ఎక్కడా దొరకకుండా పయనిస్తున్న బహు బాధ్యతల ఈ బాటసారికి ఉద్యోగ విరమణ ఉంది గాని సద్యోగ విరమణ లేదు .వ్యక్తులు సమూహ శక్తులుగా ,సామాన్యులు కథన సైన్యంగా మారే వీరోచిత క్రమానికి లక్ష్మీ సరైన ప్రతీక . ఇక మీదట తను పూర్తి కాలం బహుజన చైతన్యానికి స్పెక్ట్ కార్యక్రమాలకు పునరంకితం అయ్యే సమయంలో లక్ష్మీకి హార్దిక అభినందనలు జయ జయహో లు

**అనిశెట్టి రజిత**
**కవి ,రచయిత్రి**
**స్పెక్ట్ ట్రస్టీ**





ఇది నా కుటుంబం



మీ విశ్రాంత జీవితం పూర్తిగా సామాజిక ప్రయోజనకరం కావాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను, మేడమ్..

**దుప్పల రవి కుమార్,సిక్కోలు బుక్ ట్రస్ట్**




గూడూరు సీతామహాలక్ష్మి గారితో అనుభందం.

సావిత్రి బాయిపూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ 15 సంత్సరాల ప్రయాణం నేను, సమాజిక స్పృహవున్న ఎంతోమంది మహా మహులే కాక సిద్దాంతకర్తలు గూడూరు అర్జునుడుగారు, సురా బాబాయి ల తో 9.10.2008 న శ్రీమతి గూడూరు సీతా మహాలక్ష్మి గారు ఆంధ్రామెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ సమక్షంలో 35 మంది అవయవదాన ఒక్కరోజు చేయటం ఈ ఉద్యమంలో ఓ చరిత్ర . రాత్రింబవళ్ళు సంత్సరాలతరబడి సమాజ సేవలో అలుపెరుగని సేనాని లా ఎంతోమంది సైనికులతో ఇంత మహోజ్వల ఉద్యమాన్ని నడిపిస్తున్న ఈ పోరాట లక్ష్మికి ఈ సమాజం ఎంతో రుణపడి ఉంటుంది. అలుపెరగని పోరాట యోధురాలు, సంఘ సంస్కర్త, సేవకురాలు,మంచి వక్త, మృదు స్వభావి మరియు విద్యాదాత, అవయవ దాన ప్రోత్స ప్రదాత ఆమె చేస్తున్న సేవకు ఈ సమాజము ఏమి ఇచ్చి ఋణం తీర్చుకుంటుందో చూడాలి.సీతామహాలక్ష్మీగారికి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు.

**డా.కె.బాబూరావు**
**మేనేజింగ్ డైరెక్టర్/సావిత్రీబాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్/ విశాఖ.**

You have done great sacrifice by taking VRS to work for PARS full-time so that Bahujana CM can be made a reality"Wishing Happy and healthy retired life"Wishing great success in coming days

**"Nerella koteswaraRao, CWC**











ఒక ఉపాధ్యాయురాలు పిల్లలకు పాఠాలు చెప్తుంది, అదే ఉపాధ్యాయురాలు, తలుచుకుంటే సమాజానికి గుణపాఠాలు కూడా నేర్పుతుంది. మన మొదటి గురువు తల్లి అటువంటి తల్లులు అందరికీ మా పాదాభివందనాలు .,ఒక ఉపాధ్యాయుడు తలచుకుంటే కొత్త తరాన్ని సృష్టించగలడు. ఉపాధ్యాయులు తలచుకుంటే సమాజ అసమానతలను, తరతరాల వెనుకుక బాటుతనానికి గల కారణాలను విడమర్చి పిల్లల కే కాదు సమాజానికి పాఠాలు నేర్పించ గలరు అని నిరూపించిన ఒక ఉపద్యాయురాలి పోరాటం పశ్చిమ గోదావరి జిల్లా, ఉండి లో మొదలై ఎన్నో ఉద్యమాలకు ప్రాణం పోసి, ఎంతోమంది విద్యార్థులను తీర్చితిద్ది, ఎంతో మందికి పునర్జన్మను ఇచ్చి, నేటికీ కొనసాగుతోంది ...ఆమె ఎవరు..? ఈ ప్రయాణం లో ఎన్ని ఒడుదుడుకులు ఎదురైనా తన తెగువ ధైర్యం వదలని గొప్ప ఉపాధ్యాయులు రాలు .తన దగ్గర ఉన్న సంపదను ఎప్పుడూ తోటివారికి పంచే గుణాలు కలగలిపిన వ్యక్తి...గూడూరు సీతామహాలక్ష్మి.. మన చదువు, విజ్ఞానం పెంచేలా ఉండాలి గాని మూఢ అంధ విశ్వాసాలను, ప్రోత్సహించేలా ఉండకూడదని చెప్పిన తన మాస్టారు.........గారి మాట ని ఆదర్శంగా తీసుకుని,ఒక ఉపాధ్యాయురాలు పది మంది గొప్ప వ్యక్తులను తయారు చేయగలదు అని తన తండ్రి మాటలకు గౌరవం ఇచ్చి... .శ్రీశ్రీ కవితలకు ప్రేరణ చెంది, అంబేద్కర్ రాజనీతిని అంశాలను పూర్తిగా ఆచరించి, అనుసరించి.. సావిత్రిబాయి పూలే ఆదర్శాలను అందరికీ పంచి,మొదలైన ఆమె అడుగులు.. హేతువాద ఉద్యమం....వరకట్న వ్యతిరేక పోరాటం.. కారం చెడు దళిత ఉద్యమం.. అక్షరాస్యత ఉద్యమం... సారా వ్యతిరేక పోరాటం...బాల్య వివాహాలు.. మైనర్ బాలికల అత్యాచారాలకు వ్యతిరేక పోరాటం..ఇంకా...కుల నిర్మూలనా పోరాటం..సావిత్రిబాయి ఫూలే ఎడ్యుకషనల్charitable ట్రస్ట్ స్థాపన...నిరుపేద విద్యార్థుల దత్తత..విద్యాదానం.. అఖిలభారత శరీర, ఆవయవదాన ఉద్యమాలను నడిపించాయి. ఇంకా చెప్పుకుంటూ పోతే వదాలే సరిపోని,సరిలేని..పోరాటాలు,ఉద్యమాలు,సేవలు ఆమె జీవితం లో భాగమయ్యాయి. తన కుటుంబం,పిల్లలు భవిష్యత్తు కంటే సమాజ శ్రేయస్సే ముఖ్యం అనుకున్న ఒక ఆదర్శ మహిళ... . గూడూరు సీతా మహాలక్ష్మి. ప్రస్తుతం.. బహుజన రాజ్యాధికార లక్ష్యంగా అంబేద్కర్ రాజనీతి ఉద్యమం నిర్మాణం లో కృషి చేస్తున్న.... గూడూరు సీతామహాలక్ష్మి కి వి టాక్ టీవీ నేటి భారతం సవినయంగా ఆహ్వానం పలుకుతోంది.ఆమె జీవిత ప్రయాణం ఆమె మాటల్లోనే....





## మానవీయ పాఠ్యగ్రంథం....మా సీతామహాలక్ష్మి గారు

ఆశయాలకి ఆలవాలమై
అసహాయులకు ఆలంబనై
తనకు తానే ఒక ప్రమోద గేయమై
సమాజ హితమే తన హితమని మహోన్నతమైన ఆశయంతో ఆమె అడుగులు వేస్తున్న పాఠ్యగ్రంథం.
నేర్చుకునే వారికి ఎన్నో విలువైన పాఠాలు
ఉన్నత విలువలతో ఎదగాలనుకుంటే పదం పదం లో అమూల్యమైన జీవన సూత్రాలు.
ఆమే మా సీతామహాలక్ష్మిగారు. ఎంతోమందికి స్ఫూర్తిని ఇచ్చే మానవీయ పాఠ్యగ్రంథం.
'పరిమళాలు పూలకు పరిచయం'
సహాయం అందుకొన్న వారి కళ్ళల్లో మెరిసే కృతజ్ఞతా మెరుపులే ఆవిడ పరిచయాలు.
సీతామాలక్ష్మి గారి పదవీ విరమణ... విశ్రాంతి అనేవి
మేజా బల్లలకి ...రాసే బ్లాక్ బోర్డ్ కి ...ఆవరణకి ...పాఠశాల గోడలకి మాత్రమే పరిమితం.
నాలుగు వందలకు పైచిలుకు గడపలకి విద్యాగంధం పూసి...
మరణానికి మరో జీవితాన్ని పరిచయం చేసి... జీవన యాక్ట్ చట్టం ద్వారా కొడిగట్టే వత్తి చివర చమురు నింపి ...జీవించడం అంటే కొన్ని చీకటి చరితలకి వెలుగు భవితను పరిచయం చేయడం . ...నిస్సహాయుల ఎదుట ఆశాజ్యోతి లా నిలబడడం ...అదే కదా మంచితనం ...అదే కదా మా గూడూరు సీతామహాలక్ష్మి గారి జీవన సిద్ధాంతం.
మరణానికి జీవితాన్ని నేర్పడం ..అజ్ఞానానికి విజ్ఞానాన్ని పరిచయం చేయడం...
విశ్రాంతి ఆలోచనలేని నిరంతర శ్రమైక జీవనం ... విరామం ఎరుగని కార్యాచరణం ...కలబోతల మానవీయ మణిదీపం సీతామహాలక్ష్మి గారికి నమస్సులతో ...నూతన జీవన అధ్యాయానికి ప్రేమపూర్వకంగా స్వాగతం పలుకుతూ... అలుపెరుగని ఆనందాన్ని.... ఆవిరవని ఉత్సాహాన్ని ...మదిలో



నింపుకొని ...సమసమాజ నిర్మాణ దిశగా అందర్నీ కలుపుకుంటూ ముందుకు వేస్తున్న అడుగులు గమ్యం చిరునామాకి చేరుకోవాలని ఆశిస్తూ.....

**మీకు బోల్డన్ని అభినందనలతో**
**ప్రేమగా**
**మీ స్వర్ణ శైలజ.**

ADVT..

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989